


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 24 ఆగస్టు 2025

పేజీలు - 08




టీడీపీ జిల్లా అధ్యక్షుడి ఎంపికపై..

## త్రిసభ్య కమిటీ

సభ్యులుగా బీద, బి.వి, నాదెండ్ల

ఈనెల 25న కడపలో పర్యటించే అవకాశం

కడప బ్యూరో -మేజర్‌న్యూస్

లోక్‌సభ నియోజకవర్గాలకు పార్టీ అధ్యక్షుల ఎంపికకు టీడీపీ అధిష్ఠానం కసరత్తు మొదలు పెట్టింది. ఒక్కో నియోజకవర్గానికి ముగ్గురేసి చొప్పున సభ్యులను నియమించింది. వీరు అధ్యక్షులతో పాటు ప్రధాన కమిటీ, 17 అనుబంధ విభాగాల కమిటీల నియామకాలకు ప్రతిపాదనలు స్వీకరిస్తారు. ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఆయా నియోజకవర్గాలకు వెళ్లి స్థానిక పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలతో చర్చించి అధ్యక్షుల ఎంపికకు గరిష్ఠంగా ముగ్గురి పేర్లను, కమిటీల నియామకానికి ప్రతిపాదనలను స్వీకరిస్తారు. కడప లోక్‌సభకు సంబంధించి

మిగతా 2పేజీలో

# మాధవ్ టీంలో..

# నో..ఛాన్స్!



- రాష్ట్ర బీజేపీ కార్యవర్గంలో కడప జిల్లాకు దక్కని చోటు
- జిల్లా నేతలకు గట్టి షాక్ ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు
- అర్హులున్నా దక్కని అవకాశాలు
- పొరుగు జిల్లాలకు పెరిగిన ప్రాధాన్యత
- మా పార్టీలోనూ గ్రూప్ రాజకీయాలు పెరుగుతున్నాయి
- రాష్ట్ర నాయకత్వంతో లైజనింగ్ ఉంటేనే పదవులు
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న జిల్లా నేతలు?

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. 42 మందితో ప్రకటించిన ఈ జాబితాలో కడప జిల్లాకు చోటు లభించలేదు. జిల్లాను పూర్తిగా విస్మరించినట్లే కనిపిస్తోంది. పొరుగున ఉన్న అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ప్రాధాన్యత దక్కింది. జిల్లా నుంచి మాత్రం ఒక్కరికి కూడా అవకాశం లేకపోవడం గమనార్హం.

2లో

ముగ్గురు ఎర్రచందనం

## స్మగ్లర్లు అరెస్టు

26 ఎర్రచందనం దుంగలు, ఒక కారు స్వాధీనం

బాడుగకు కార్లు ఇచ్చే వారికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ హెచ్చరిక

2లో

## దువ్వూరుమండల వాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా

8లో

ఎర్రగుంట్లలో అల్లరి మూకలు

## హల్‌చల్

జడ్పీ బాలల ఉన్నత పాఠశాల లో బెంచీలు ధ్వంసం

క్రీడా మైదానంలో అల్లరి మూకలు మద్యం ప్రియులు స్వైర విహారం



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్: ఎర్రగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అల్లరి ముకలు మద్యం ప్రియులు తాగు బోతులు హల్‌చల్ చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా మిగతా 2పేజీలో


సూర్య 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నాదిండ్ల వన్నూరు జ్యువెల్లర్స్

బంగారు వెండి నగల వ్యాపారం

91.6 KDM ఆభరణములు మాప్రత్యేకత

నాదిండ్ల బాష

08568-286110 9440564259

డోర్ నెం: 3-3-13, అమ్మవారిశాల వీధి, పులివెందుల

సూర్య 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

50 సంవత్సరాల అనుభవం కలిగిన

గుప్తా మెడికల్ స్టోర్

మెయిన్ బజార్, పులివెందుల

డా॥ యం.జీషిత గారు M.D., DNB., PULMONARY MEDICINE

ఊపిరితిత్తులు, అలర్జీ, అధిక గురక, మరియు జనరల్ వైద్య సేవలు

సోమవారం నుండి శనివారం వరకు సాయంత్రం 5-00 నుండి 7-00 గం. ల వరకు

చెవి, ముక్కు, గొంతు, తల, మెడ, శస్త్ర చికిత్స, వైద్య నిపుణులు

డా॥ యం.జష్మిత రెడ్డి గారు M.B.B.S.,M.S.,(ENT)

ప్రతి ఆదివారం సాయంత్రం 4-00 నుండి 7-00 గం,, లవరకు

అపాయింట్‌మెంట్ కొరకు : 94402 88245

సంప్రదించండి : గుప్తా మెడికల్ స్టోర్స్ సెల్ నెం: 99492 96049

" కడప రిమ్స్ హాస్పిటల్ " నందు విశేషానుభవం గడించిన

డా॥ ఈశ్వర్ రావు గారు M.B.B.S.,M.D.,(DVL), Asst.Proff. RIMS, Kadapa

చర్మవ్యాధులు, లైంగిక (సుఖ) వ్యాధులు, కాస్మటాలజీ, అలర్జి వ్యాధుల నిపుణులు

ప్రతి ఆదివారము ఉదయం: 10-00 నుండి మధ్యాహ్నం 1-00 గం. వరకు

గమనిక: సంప్రదించవలసిన వారు శనివారం టోకెన్ తీసుకొనవలెను.

అనంతపురం " కిమ్స్ సవీర హాస్పిటల్ " ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ గారు

డా॥ స్పందన కోమ్మా గారు M.B.B.S.,M.D., D.M. (Cardiology)

ప్రతి గురు వారము ఉదయం: 10-00 నుండి మధ్యాహ్న 2-00 గం. వరకు

గమనిక: సంప్రదించవలసిన వారు బుధవారం టోకెన్ తీసుకొనవలెను.

SANKARA NETHRALAYA OM TRUST

శంకర నేత్రాలయ MESU - పుట్టపర్తి మరియు కంభం తిరుమల రెడ్డి గారి కుటుంబ సభ్యులు (USA) సంయుక్తంగా నిర్వహించు

ఉచిత కంటి పొర చికిత్స శిబిరం

ఉచిత కంటి పొర చికిత్స- మన పులివెందులలో

జరుగు స్థలం: Dr. YSR అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పులివెందుల.

కంటిపొర పరిశీలించు తేదీలు: తేది: 22.08.2025 శుక్రవారం నుండి తేది: 28.08.2025 గురువారం వరకు.

సమయం: ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు.

కంటి ఆపరేషన్ వాహనం

కంటి శుక్లం (పొర) గలవారికి మాత్రమే కంటి శుక్లం (పొర) ఆపరేషన్ చేయబడును. కంటి ఆపరేషన్ జరుగు తేదీలు 26-08-2025 నుండి 30-08-2025 వరకు.

సంప్రందించవలసిన నెంబర్లు: 8247705346, 8247637864, 9441131083.

ఈ కంటి వైద్య శిబిరం నిర్వహించువారు:- కీ.శే. కంభం తిరుమల రెడ్డి, ధర్మపత్ని కీ.శే.రామలక్ష్మమ్మ గారి జ్ఞాపకార్థం కంభం తిరుమల రెడ్డి గారి కుటుంబ సభ్యులు (USA) మరియు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, చెన్నై

శ్రీ కంభం తిరుమల రెడ్డి గారు CEO, Value Financial Services, USA

SREE GEETHA Computer Institute

శ్రీ గీతా కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్

COMPUTER COURSES: M.S.Office, TallyPrime, Photoshop, Internet Concepts, Computer Typing, C.Language, HTML, Python

ONLINE SERVICES: Money Transfer, Online Applications, WhatsApp/Mail PrintOuts, Printing/Scanning, Resume Preparation, Typing Documents(English & Telugu), Xerox Color/B&W

అనుభవజ్ఞులైన మహిళా అధ్యాపకులచే కంప్యూటర్ కోచింగ్ శిక్షణ

కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్, వై. ఫై. రూటర్స్ మొదలగు ఆక్సెసరీస్ అమ్మబడును.

Cell: 9966 538 681, 7013 295 100, 9866 234 112

Email id : sreegeethacom@gmail.com

సూర్య 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# జిల్లా అధ్యక్షుడి ఎంపికపై త్రిసభ్య కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకులు బీద రవిచంద్ర, బి.వి.జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరిని సభ్యులుగా టీడీపీ అధిష్ఠానం నియమించింది. ఈ కమిటీ ఈనెల 25న కడపలో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పార్టీ సంస్థాగత ఎన్నికలను త్వరితగతిన పూర్తి చేసేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేగం పెంచారు. వచ్చే నెల 3లోపు సంస్థాగత కమిటీల నియామకం పూర్తి చేయాలని ఇప్పటికే పార్టీ నేతలను ఆదేశించారు. అందులో భాగంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పార్లమెంట్ కమిటీల ప్రతిపాదనల కోసం కమిటీలను నియామించారు. ఒక్కో పార్లమెంటు స్థానానికి సంబంధించి ముగ్గురిని పరిశీలకులుగా నియమించారు. ఈ కమిటీల సభ్యులు ఆయా నియోజక వర్గాల్లో ఈనెల 24 నుంచి 26వరకు పర్యటిస్తారు. పార్లమెంటు అధ్యక్షస్థానానికి ముగ్గురి పేర్లతో పాటు మొత్తం కమిటీ నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలు స్వీకరిస్తారు. తరువాత అధినేతకు నివేదిక అందించాల్సి ఉంటుంది. తరువాత అధిష్ఠానం జిల్లా అధ్యక్షుడితో పాటు కార్యవర్గాన్ని ప్రకటిస్తుంది. అందులో భాగంగా కడప పార్లమెంటుకు సంబంధించి బీద రవిచంద్ర, బి.వి.జయనాగేశ్వరరెడ్డి, నాదెండ్ల బ్రహ్మం చౌదరిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఈనెల 25న జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మాధవ్ టీంలో..నోఛాన్స్!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పడుతూలేస్తూనే సాగుతోంది. పార్టీని బలోపేతం చేసే దిశగా అగ్రనేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బలమైన శక్తిగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు పీవీఎన్ మాధవ్‌కు కట్టబెట్టారు.** దీంతో అధ్యక్ష హోదాలో జిల్లా స్థాయి పర్యటనలు చేసి పార్టీ స్థితిగతులు తెలుసుకునేందుకు మాధవ్ శ్రీకారం చుట్టారు. 'సారథ్యం' పేరుతో జూలై 27 నుంచి తొలిదశ పర్యటన వైఎస్సార్ కడప నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంలో జిల్లాలో పార్టీ స్థితిగతులు, నేతల పనితీరు, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి విషయాలను కొంతమేర అధ్యయనం చేశారు. అయితే కడప జిల్లాలో పార్టీ అంతామాగానే ఉందని భావిస్తున్నా ఆశించిన మేరకు అడుగు ముందడుగు పడటం లేదు. అవకాశాలు ఉన్నా అందిపుచ్చుకోవడం లేదు. నాయకత్వ లేమితో ఆపార్టీ జారుడుబండపై పాకుతోంది. అంగుళం ముందుకు ఆరడుగులు కిందకు పడుతోంది. రాష్ట్ర అధ్యక్షులు మారుతున్నా జిల్లా నేతల పనితీరులో మార్పు కనిపించడం లేదు. ఈ విషయాన్ని ఆయన త్వరగానే తెలుసుకున్నారు. ఈ పరిస్థితికి మాధవ్ చికిత్స చేస్తారని భావించిన జిల్లా నేతలకు గట్టి షాక్ ఇచ్చారు. ఈనెల 22న శుక్రవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. 10 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులు, నలుగురిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా, 10 మందిని రాష్ట్ర కార్యదర్శులతో పాటు యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర మహిళా మోర్చా వంటి కీలక అనుబంధ విభాగాలకు కూడా అధ్యక్షులను ప్రకటించారు. మొత్తం 42 మందికి తన టీంలో అవకాశం కల్పించారు. అయితే కడప జిల్లాకు సంబంధించిన ఒక్కరికి కూడా అవకాశం దక్కలేదు. పొరుగున వున్న అన్నమయ్య జిల్లాకు ప్రధాన కార్యదర్శి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్ష పదవులు వరించాయి. ఇక సత్యసాయి, అనంతపురం, తిరుపతి, చిత్తూరు వంటి అన్ని జిల్లాలకు సమ ప్రాధాన్యత ఇచ్చారు. కానీ కడప జిల్లాను మాత్రం పూర్తిగా విస్మరించినట్లే కనిపిస్తోంది. వాస్తవానికి కడప జిల్లాలో బీజేపీకి బలమైన పునాది ఉంది. క్షేత్రస్థాయిలో కరుడుకట్టిన కార్యకర్తలున్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం నిజాయితీతో, నిబద్ధతతో పని చేసే గ్రామ, మండల స్థాయి నేతలున్నారు. కానీ వీరిని సరైన మార్గంలో నడిపించి పార్టీని బలోపేతం చేసే నాయకత్వలేమి కొంత కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ మనుగడ కోసం పోరాడాల్సి వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ జమ్మలమడుగు, బద్వేల్ అసెంబ్లీ స్థానాలను కూటమి బీజేపీకే కేటాయించింది. దీంతో బీజేపీ నేత మాజీ మంత్రి సి.ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగులో పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. బద్వేల్‌లో మాత్రం ఆ పార్టీ ఓడిపోయింది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడుగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి కొనసాగుతున్నారు. జిల్లాలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, హిందూపురం నియోజక వర్గ ఇంఛార్జి బాలకృష్ణ యాదవ్, కడప పార్లమెంటు నియోజక వర్గ ఇంఛార్జి బొమ్మన సుబ్బరాయుడు, బీరం సుబ్బారెడ్డి, ప్రొద్దుటూరు యల్లారెడ్డి వంటి నేతలున్నారు. కానీ రాష్ట్ర నాయకత్వం జిల్లా నేతలను గుర్తించినట్లు లేదు. జిల్లాకు కనీసం రాష్ట్ర కార్యవర్గంలో ఒక్క పదవి కూడా కేటాయించలేదు. దీంతో జిల్లా నేతల్లో అసంతృప్తి కనిపిస్తోంది. మా పార్టీలో కూడా గ్రూప్ రాజకీయ పెరిగిపోతున్నాయి. రాష్ట్ర నాయకత్వంతో లైజనింగ్ కలిగి ఉంటే పార్టీ పదవులు దక్కుతాయోమోనన అభిప్రాయం కలుగుతోందని ఆపార్టీ నేతలు కొంత మంది అభిప్రాయపడుతున్నారు. తాము కష్టపడి పార్టీ కోసం పని చేస్తూనే ఉంటామని, ఏదోక సందర్భంలో గుర్తింపు రాకపోదని జిల్లా బీజేపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ముగ్గురు ఎర్రచందనం
# స్మగ్లర్లు అరెస్టు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : కడప డివిజన్ సీకే దిన్నె మండలం పరిధిలోని అటవీప్రాంతంలో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కారును సెల్ఫ్ డ్రైవింగ్ కోసం బాడుగకు తీసుకుని అందులో ఎర్రచందనం అక్రమ రవాణా చేయడం విశేషం. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ శుక్రవారం సాయంత్రం నుంచి సీకే దిన్నె మండలం లోని మద్దిమడుగు ఫారెస్ట్ సెక్షన్ లో స్థానిక అటవీ సిబ్బంది షకీల్ అహ్మద్, నారాయణరెడ్డి తో కూంబింగ్ చేపట్టారు. కొలుములపల్లి సమీపంలో కొంతమంది వ్యక్తులు ఒక కారు వద్ద కనిపించారు. వారిని చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ముగ్గురిని పట్టుకోగలిగారు. ఆ పరిసర ప్రాంతాల్లో వెతకగా 26 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ. శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ వారిని విచారించగా ఆ కారును సెల్ఫ్ డ్రైవింగ్ కోసం బాడుగకు తీసుకుని వచ్చి అందులో ఎర్రచందనం స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**టాస్క్ ఫోర్స్ ఎస్పీ హెచ్చరిక..**

కార్లు బాడుగకు ఇచ్చేముందు వారి పూర్తి వివరాలు తెలుసుకుని ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అన్నారు. ఆ కార్లను ఎర్రచందనం అక్రమ రవాణాకు ఉపయోగించే పక్షంలో కారు యజమాని కూడా బాధ్యుడు అవుతారని, వారిపై కూడా కేసు నమోదు అవుతుందని హెచ్చరించారు.

## గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

**పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం**



చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన గండి శ్రీవీరాంజనేయ స్వామిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దర్శించుకున్నారు. శ్రావణమాసం శనివారాల్లో చివరి వారం సందర్భంగా కడప ఎంపీ గండి దేవస్థానానికి విచ్చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి, రాజా స్వాములు ఎంపిని పూర్ణఫలంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గండి ఆలయ పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు, కార్యనిర్వహణాధికారి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ని శనివారం సాయంత్రం జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి కలిశారు. జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి శనివారం సాయంత్రం ఎర్రగుంట్ల నుంచి బయలుదేరి రాజంపేట మండలంలోని ఆకేపాటి లో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లైన్డ్ బ్రియాన్ హోంను సందర్శించిన బద్వేల్ జడ్జి పద్మశ్రీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు బ్లైన్డ్ బ్రియాన్ (ఆడ మరియు మగ పిల్లల) అనాధాశ్రమాలను శనివారం బద్వేల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు సందర్శించారు. అక్కడ ఉన్న అనాధ పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. వారికి అందుతున్న సౌకర్యాలు మరియు విద్య గురించి విచారించారు. తల్లిదండ్రులు లేని మీరు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆశీర్వదించారు. అనాధాశ్రమం మొత్తం తిరిగి ఏవైనా లోటు పాట్లు ఉన్నాయేమో అని ఆరా తీశారు. పిల్లలకు యాజమాన్యం అందిస్తున్న సౌకర్యాలను వసతి, భోజనాన్ని పరిశీలించిన అనంతరం జడ్జి సంతృప్తిని వ్యక్తం చేస్తూ కొన్ని మార్పు, చేర్పులను సూచించారు. అనాధ పిల్లలకు సేవలందిస్తున్న మదర్ థెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య రాణి, మేనేజింగ్ ట్రస్టీ గిరి ప్రణీత్ రెడ్డి అలాగే పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అమితారెడ్డిలను అభినందించారు. పోలీస్ శాఖ వారికి ఈ ప్రాంతంలో రాత్రిపూట గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మూర్తి హెడ్ కానిస్టేబుల్ లు శ్రీనివాసుల్ రెడ్డి, దుర్గా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్లలో అల్లరి మూకలు హల్‌చల్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తూ క్రీడా మైదానంను భ్రష్టుపడిస్తున్నారు. యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్లు కూర్చునుటకు అనువుగా పూర్వ విద్యార్థుల వేసినటువంటి బెంచీలను కొంత మంది అల్లరిమూకలు, త్రాగుబోతులు పగలగొట్టారు. వాటిలో ఉన్న ఇనుప కడ్డీల కొరకు వాటిని పగులగొట్టి వాటిని తీసుకువెళ్లారు. ఒక మంచి సదుద్దేశంతో పూర్వ విద్యార్థులు వేసినప్పటికి వాటిని పగలగొట్టడం చాలా దారుణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. రామాంజనేయ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి, చాంద్ బాషా తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పనికిమాలిన పనులను ఎవరు కూడా చేయకూడదని వారు కోరారు. ఒకవేళ ఇలానే అల్లరి మూకలు, తాగుబోతులు క్రీడా మైదానంలో హల్‌చల్ చేస్తూ ఉంటే వారి పైన పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన డిగ్రీ కళాశాల

### ఆర్డీవో జాన్ ఇర్విన్ ముందస్తు పర్యవేక్షణ



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం, చెర్లోపల్లి పంచాయతీ లోని విజయదుర్గా కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభ సమయానికి ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ రెండవ తేదీ ఆయన స్వహస్తాలతో ప్రారంభిస్తున్న సందర్భంగా కడప ఆర్డీవో జాన్‌ఇర్విన్ శనివారం మధ్యాహ్నం కళాశాల భవనాన్ని పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల తహసిల్దార్ అనురాధ, మండల సర్వేయర్ శివప్రసాద్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ ఎస్.పి.జి.ఆర్. పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ రద్దు చేయాల్సిందే

### నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే మోడీ, బీజేపీ చేసినఅతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ పేర్కొన్నారు. కడపలో వారు మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను పంజాబ్ హర్యానాలో మొట్ట మొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశారన్నారు. ప్రధాని మోడీనిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాల కు ఎలా పంచుతారని మోడీని ప్రశ్నించారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగతీర్చుకుంటే, మాలల హెూల్సేల్ మేన మామ మాలలకు అన్యాయం జరుగుతున్నా ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందన్నారు. ఈ కార్యక్రమంలో కోడి కూతలు శరత్, కూసి కొండబాబు, నెల్లి సూరిబాబు, నూకరాజు, కనికెళ్ళ నానిలు పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివి

### కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెల కట్టలేనివని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బివిస్ రమణా రెడ్డి అన్నారు. శనివారం ఏపి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగు టూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రకాశం పంతులు ప్రముఖ పాత్ర వహించారన్నారు. ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా ఆంధ్రకేసరి బిరుదు లభించిందన్నారు. నిజాయితీ, ధైర్యం, త్యాగం, పట్టుదలకు మారుపే రని, పిల్లలు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా సురేష్

కడప టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా పనతల సురేష్ నియమితులయ్యారు. ఈయన గతంలో అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.జాతీయవాదం పెంచేందుకు తనవంతుగా కృషి చేశారు.కాగా సురేష్ ను జిల్లాకు చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభినందించారు.అలాగే ఎస్సీ మోర్చా కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మాచునూరు హరికృష్ణ కలిసి పూల బుకే అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.పనతల సురేష్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.వారి సేవలు గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చిన జాతీయ, రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రగ్స్ వద్దు.. బంగారు జీవితం ముద్దు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : యువతకు భవిష్యత్తుపై కొత్త ఆశలను రేకెత్తిస్తూ, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో, కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసుల కళా జాగృతి బృం దం, నార్కోటిక్ సెల్, మరియు 'ఈగల్' సిబ్బంది తమ కళా రూపాల ద్వారా, వాస్తవ పరిస్థితులను వివరించడం ద్వారా విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అన ర్థాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు, ప్రతి పౌరుడు డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ఒక సైనికుడిలా పనిచేయాలని తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ తులసి నాగప్రసాద్ పేర్కొన్నారు, చుట్టుపక్కల ఎక్కడైనా గంజాయి లేదా ఇతర డ్రగ్స్ విక్రయాలు వినియోగం జరుగుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే అధికారులకు తెలపాలని కోరారు, అనంతరం విద్యార్థులు అధ్యాపకులు డ్రగ్స్ వ్యసనాన్ని అంతం చేయడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాసమూర్తి, ఎస్.ఐ లక్ష్మీదేవి, నార్కోటిక్ సెల్ నుండి మల్లయ్య, ఈగల్ టీం నుండి అయూబ్‌ఖాన్, గురుశేఖర్ పాల్గొన్నారు.

# బాల బాలికల. పరిరక్షణకై అవగాహన



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండల కేంద్రంలో సెంట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శనివారం అభయ భవిత బాలికల పరిరక్షణకై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని అభయ ఫౌండేషన్ వాలెంటర్ పసుపుల జోసెఫ్అంబేద్కర్ మాట్లాడుతూ జీవితం జీవం మనదే అనే భావనతో బాలికలు ధైర్య సాహసాలు కలిగి ఒక కిరణ్ బేడీ ఒక కరణం మల్లేశ్వరి మదర్ తెరిసా లా తయారై సమాజానికి మహిళలు పురుషులతో సమానంగా అన్నింట ముందుండాలని సూచించారు అభయ భవిత సూచించిన పది సూత్రాలను పాటించాలని మహిళలు అప్రమత్తంగా నిర్భయంగా ముందుకు సాగాలని సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సమర్థత కలిగి ఉండాలని చైతన్య పరచాలని అత్యవసర పరిస్థితులలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోలీసులకు 100 సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమం లో మనం ధైర్యం సమయస్ఫూర్తి కలిగిస్తాయని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి ఉపాధ్యాయులు ప్రసాదరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కాలినడకన భక్తులకు అన్నదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: అత్యంత వైభవోపేతంగా జరిగిన గండి వీరాంజనేయ స్వామి శ్రావణమాస మహెూత్సవాలకు కాలినడకన వెళ్లే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా వేంపల్లె – రాయచోటి బైపాస్ రోడ్డులో జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని దానాలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని, స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదానం నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లికార్జున, చెన్నక్రిష్టారెడ్డి, శీను, నారాయణ, లక్ష్మీనారాయణ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర భాగస్వాములై స్వచ్ఛ పరిశుభ్రత పాటిద్దాం..!

### బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ – మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ డివిజన్ పరిధిలోని ప్రతి పౌరుడు బాధ్యతగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై మన ఇంటి పరిసర ప్రాంతాలలో చుట్టుపక్కల స్వచ్ఛ పరిశుభ్రత పాటిద్దామని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప సంయుక్తంగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుంది అని అందులో భాగంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ ఇళ్ళు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలు అధిక శాతం లేకుండా జాగ్రత్త వహించడం ద్వారా అనారోగ్య సమస్యల వారి నుండి విముక్తి కలుగుతుంది అన్నారు. అంతేకాకుండా రానున్నది వర్షాకాలం కాబట్టి ఇంటి పరిసర ప్రాంతాలలో మురికి నీరు నిలువ లేకుండా అదే విధంగా చెత్తను చెత్త వాహనాలను వాడుకొని అందులో వేయాలన్నారు. ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్య సమస్యల గురి కాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంద ని అందులో భాగంగా మున్సిపాలిటీ 23 సచివాలయ అధికారులు వైద్య సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి నివాస గృహాల సమీపంలో వాహనానికి సంబంధించిన టైర్లు పాతబడిన ఇనుప సామాన్లు చెత్తను నిలువ చేయడం వల్ల పరిసర ప్రాంతాలలో మురికి నీరు నిలువ ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి ఎక్కువై దోమ కాటు కొట్టడం వల్ల మలేరియా డెంగు వివిధ రకాల ప్రాణాంతకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని వారు ఈ సందర్భంగా కోరారు.నగరాలు నివారణాత్మక పరిశుభ్రతపై దృష్టి సారించాలి. కాలువల శుభ్రత, గుంతల మరమ్మత్తు, ప్రజా ప్రదేశాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అనే థీమ్ తో శనివారం ఉదయం కోటవీధిలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నుండి నాలుగు రోడ్ల సెంటర్ వరకు సదరు కార్యక్రమానికి మునిసిపల్, రెవిన్యూ,పోలీస్, ఆర్ అండ్ బి ,మెడికల్ ,హెల్త్ ,ఇరిగేషన్, ఐసిడిఎస్ మరియు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు,తదితర అన్నీ డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు, మెప్మా సిబ్బంది మొదలగు డిపార్ట్మెంట్ అధికారులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిచే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా నిలబెట్టేందుకు తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అర్బన్ ఎస్సైలు శ్రీ సత్యనారాయణ జయరాం రెడ్డి ప్రొబెషనరీ ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రదాత

### నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి - ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి ఉత్సవాలు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తి ప్రదాత అని, భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయులని నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి...మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరుగుతోందని అన్నారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సమాజం కోసం అంకిత భావంతో పనిచేశారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్య మంత్రిగా పని చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి, కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరని అన్నారు..ఆయన పేరు మీద రాజమండ్రిలో ప్రకాశం బ్యారేజ్ నిర్మించారని నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం ఒంగోలు జిల్లాకు ప్రకాశం అనే పేరు పెట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమిషన్ భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురుగా నిలిచి గుండెలు చూపిన ధీరుడు ప్రకాశం పంతులని అన్నారు. ప్రకాశం చూపించిన ధైర్య సాహసాలకు ఆంధ్ర కేసరి (ఆంధ్ర సింహం) అని బిరుదు ఇచ్చారన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా రాణించి ఆంధ్ర రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తి తీసుకొచ్చారని కొనియాడారు. 1922వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమ సమయంలో గుంటూరులో 30 వేల మంది కాంగ్రెస్ వాలంటీర్లతో ప్రదర్శనలు నిర్వహించారన్నారు. సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడు కూడా లేకపోవడంతో 3 ఫిబ్రవరి 1928వ సంవత్సరంలో సైమన్ కమిషన్ మద్రాస్ ను సందర్శించినప్పుడు ప్రకాశం " సైమన్ గో బ్యాక్" అనే నినాదంతో బహిష్కరణ చేసారు.





న్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 23 ఆగస్టు 1872 వ సంవత్సరంలో మద్రాస్ ప్రెసిడెంట్ (ఇప్పటి ప్రకాశం జిల్లా) ఒంగోలు నగరంలోని వినోదరాయుని పాలెం అనే గ్రామంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య అనే దంపతులకు జన్మించారని అన్నారు. చిన్నతనం నుంచే ప్రకాశం కి లాయర్ అవ్వాలని కోరిక ఉండేదని, టీచర్ హనుమంతరావు నాయుడు ప్రకాశాన్ని ఫీజు లేకుండా మెట్రీక్యులేషన్లో చేర్పించారని అన్నారు. మంచి విద్య అందించడానికి టీచర్ హనుమంతరావు నాయుడు తనతో పాటు రాజమండ్రి కి తీసుకువెళ్లారని తర్వాత మద్రాసులో న్యాయ శాస్త్రం చదవటానికి వెళ్లడం జరిగిందని సెకండ్ గ్రేడ్ ప్లీడర్ అయ్యారన్నారు. కొన్ని రోజులు లాయర్ గా పనిచేసి రాజమండ్రి కి వెళ్లారని న్యాయవాద వృత్తిలో బాగా పేరు మరియు సంపదను సంపాదించారన్నారు. ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కావించి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి కిరణ్ కుమార్,స్టెప్ సీఈవో సాయి గ్రేస్, ఐసిడిఎస్ అధికారిని రమాదేవి,కలెక్టరేట్ సిబ్బంది,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి విశేష స్పందన



**పులివెందుల,మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని భాకరాపురం జయమ్మ కాలనీలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో అమెరికాలో వున్న పులివెందులవాసి కంభం తిరుమల రెడ్డి, తమ తల్లిదండ్రులు (మెయిళ్లచెరువు కంభం తిరుమల రెడ్డి, రామలక్ష్మమ్మ) జ్ఞాపకార్థం ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. కంటి సమస్యలు దూరం చేద్దాం మంచి చూపును దగ్గర చేద్దామని తిరుమల రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పోర చికిత్స శిబిరాన్ని శనివారం విశేష స్పందన లభించిందని 260 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, సర్జరీ 37 మందికి చేయడం జరిగింది అన్నారు. 30 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నై ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగిందన్నారు. కంటి శుక్లం ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు, మందులు, కాటన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి...
# ఎమ్మెల్యే వరద సహకారం

### మాజీ జెడ్పిటిసి సభ్యులు భాస్కర్



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పుణ్యక్షేత్రమైన వెల్లాల గ్రామం పర్లపాడు బీటి రోడ్డు నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయని మాజీ జెడ్పిటిసి సభ్యులు రామనాథుల భాస్కర్ ఆయన సతీమణి ఎంపిటిసి సభ్యురాలు ప్రభావతి తెలిపారు అందుకు సహకారం అందించిన ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ దారిలో వర్షం నీరు నిల్వ ఉండి కంపచెట్లతో ఇబ్బందిగా మారిందన్నారు ఈ సిసి రోడ్డు నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం మండల నిధులురూ3.50మంజూరు చేయించడం జరిగిందన్నారు కొన్ని సమస్యల కారణంగా సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు ఆటంకాలు రావడంతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సహకారంతో జమ్మలమడుగు పంచాయతి రాజ్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ రామచంద్రనాయక్ ఈ రోడ్డును పరిశీలించి రోడ్డు నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు లేవని అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు గ్రామపంచాయతి మండల తీర్మానాల తో ఈ సిసి రోడ్డునిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నాయన్నారు త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.

## ఉల్లి పంటను పరిశీలించిన
# ఉద్యాన అధికారి రామకృష్ణ

### రైతులు సూచనలు పాటించాలి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉల్లి పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారి రామకృష్ణ. శనివారం దువ్వూరు మండలం, చింతకుంట సచివాలయం పరిధి లోని మిర్జాఖాన్ పల్లె గ్రామంలోని ఉల్లి పంటను ఉద్యాన అధికారి సి. రామ క్రిష్ణ పరిశీలించి క్రింది సూచనలు తెలియజేశారు. వర్షాలు ఆగిన అనంతరం రైతులు ఉల్లి పంటకు 19:19:19 లేదా 13:0:45 (ప్రొటాషియం నైట్రేట్) ఏధారణదు 5గ్రాములు లేటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే పై వాటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా ములు లేదా క్లోరోథలోనిల్ 2గ్రాములు లేదా-మాంకోజెబ్ ఒకగ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడమైనది .తరువాత సూక్ష్మ పోషకాలను 5గ్రా లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో చేసుకోవాలని రైతులకు సూచించడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సంహాయకురాలు ఏరిగొండ్ల మిరియాం,మరియు రైతులు పాల్గొన్నారు.

## దశరథ మహారాజు స్వామి దేవస్థానంలో అన్నదానం

**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రావణమాసం ఐదో శనివారం సందర్భంగా దాత పరమేశ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గండి శ్రీవీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని దాత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, శివకుమార్, వెంకటేష్, ఆలయ ధర్మకర్త సోమ రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య, కువైట్ సిద్దయ్య, సోమ పెద్ద సిద్దయ్య, మేడిశెట్టి రెడ్డయ్య, భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ నేత రాము కుటుంబాన్ని
## పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

### రాము కుటుంబానికి,గ్రామస్తులకు అన్నివిధాల పార్టీ అండగా ఉంటుంది : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం వెల్పుల గ్రామంకి చెందిన వైఎస్ఆర్సీపీ నేత వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి కుటుంబాన్ని శనివారం సాయంకాలం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు.ఇటీవల జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండువారిపల్లి లో వేల్పుల రాము పై టీడీపీ గుండాలు హత్యాయత్నం కి పాల్పడ్డారు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ లింగాల రామ లింగారెడ్డి( వేల్పుల రాము) పులివెందుల లో చికిత్స నిమిత్తం మెరుగైన చికిత్స కోసం వేరే ప్రాంతం లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం సాయంకాలం వేల్పుల గ్రామం లోని రాము ఇంటికి చేరుకొని రాము తల్లి మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ ను వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.అనంతరం రాము తల్లి,గ్రామ ప్రజలతో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాము ఆరోగ్యం పై ప్రజలకు వివరించి గ్రామ ప్రజలకి ధైర్యం చెప్పారు.ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు అని అన్ని విధాల పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.మన పై దాడి చేసిన వారిని రాబోయే మన ప్రభుత్వం లో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని అన్నారు.రాము కుటుంబ సభ్యులకు రాము తల్లికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ధైర్యం చెప్పి బరోసా కల్పించారు.అనంతరం ప్రజల సమస్యలను ఆయన అక్కడికి అక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమం లో వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ సొసైటీ అధ్యక్షుడు మాధవ రెడ్డి, ఎంపీటీసీ బాబ్జాన్,సర్పంచ్ నిర్మల,రాము కుటుంబ సభ్యులు,వేల్పుల ప్రజలు లో వేముల మండల నాయకులు పాల్గొన్నారు.

## బద్వేల్ అర్బన్ సీఐ లింగప్పను కలిసిన తెలుగు
## యువత ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐగా బదిలీలో భాగంగా జమ్మలమడుగు సిఐ గా విధులు నిర్వహిస్తున్న లింగప్ప ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బద్వేల్ అర్బన్ సీఐగా నియమితులు కావడంతో ఆయన అర్బన్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐ లింగప్పను శనివారం తెలుగు యువత ఉపాధ్యక్షుడు భాష మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలవాతో సత్కరించి అభినందించారు. ఆయన వెంట పలువురు సీఐ ను కలిసి శాలవాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి**



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత అత్యంత అవసరమని, పరిశుభ్రత తోనే ఆరోగ్యం చేకూరుతుందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 41, 42 డివిజన్లో శనివారం వీధి శుభ్రత–ఆరోగ్య భద్రత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని శ్రీనివాస రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పిలుపునిచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే అందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వర్షాకాలంలో దోమల వ్యాప్తి, నీటి నిల్వలు, వ్యాధుల నివారణ కోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల వల్ల జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా దోమతెరలు వినియోగించాలన్నారు. అపరిశుభ్రతల వల్లే దోమలు ఉత్పత్తి అవుతాయని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురుగు కాలువల్లో చెత్తాచెదారాలు వేయక, చెత్త బండికే చెత్తను ఇవ్వాలని వారు చెప్పారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను దుశ్శాలువాలతో వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన ఎర్రగుంట్ల జడ్పీ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు





**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న నలుగురు విద్యార్థులకు ప్రస్తుత డియస్సిలో పి. డి (ఫిజికల్ డైరెక్టర్స్) ఉపాధ్యాయులుగా సెలెక్ట్ కావడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి రామా ంజనేయులు రెడ్డి శనివారం తెలియజేశారు. డీఎస్సీ ఫలితాలు విడుదలైన సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో చదువుతున్న నలుగురు విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపిక చేయడం ఆనందదాయ కమన్నారు. వీరిలో 1. వై. చంద్రకాంత్ 3వ ర్యాంక్, 2. యస్. తాజుద్దీన్ 20వ ర్యాంక్, 3. యస్. ఆరిఫ్ మహమ్మద్ 25వ ర్యాంక్, 4. కె. జగదీశ్ కుమార్ 46 ర్యాంక్ సాధించారు అని అన్నారు. వీరందరూ సెప్టెంబర్ 5వ తారీఖున వివిధ పాఠశాలలో జాయిన్ అవుతారని ఆయన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి వీరికి అభినందనలు తెలపారు.

## మానవత్వాన్ని మేల్కొల్పడమే మానవత ధ్యేయం

**చైర్మన్ డి. వి. కొండారెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మానవులకు ఉండవలసిన ప్రధాన లక్షణాన్నే మానవత్వం అంటారని, దాన్ని మేల్కొల్పడమే లక్ష్యంగా "మానవత" స్వచ్ఛంద సంస్థ ముందుకు సాగుతోందని ఆ సంస్థ పులివెందుల శాఖ చైర్మన్ డి. వి. కొండారెడ్డి అన్నారు. పులివెందుల లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో "విద్యార్థులు –నైతిక విలువలు " అనే అంశం పై సంస్థ నిర్వహించిన వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతీ ప్రదాన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ లేని జీవితం వ్యర్థమని, విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ ప్రగతి పథంలో నడవాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సి. గంగిరెడ్డి మాట్లాడుతూ మానవత్వం అంటే ఏమిటో ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో కోశాధికారి ఎం. వి. శేషయ్య, కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరెడ్డి, సోమశేఖర రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పోటీలో విజేతలుగా నిలిచిన సలోని, అఫ్రీన్, హిమశ్రీ లకు విలువైన ఫైల్సు, జ్ఞాపికలు అందించారు.

## మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమావేశం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మహిళ సంరక్షణ కార్యదర్శులతో శనివారం సిఐ సుబ్బారావు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ మహిళ సంరక్షణ కార్యదర్శులు వారి పరిధిలో జరిగే వినాయక చవితి వేడు కల సందర్భంగా వినాయక మండప కమిటీ కి గణేష్ ఉత్సవాల నిర్వ హణపై తగిన జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిఐ తెలిపారు, ప్రతి మండపం దగ్గర కమిటీ పాటించవలసిన నియమ నిబం ధనలు తీసుకో వాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు, ఆయా పరిధిలో ఎటు వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా నిఘా ఉంచి సమాచా రాన్ని పోలీస్ అధికారులకు తెలియచేయాలని కార్యదర్శులకు సూచించారు.

## ఆంజనేయస్వామికి విశిష్ట పూజలు

**శ్రావణమాస చివరి వారంలో ఆలయాలకు పోటెత్తిన భక్తులు**



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** శ్రావణమాసంలో చివరి శనివారం కావడంతో చెన్నూరు మండలంలో శ్రీ ఆంజనేయ స్వామి,వెంకటేశ్వర స్వామి శివాలయాల్లో వేకువ జామున నుంచి భక్తులు ఆలయాలను సందర్శించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.ఆలయాల వద్ద భక్తులు పోటెత్తారు. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామికి ఉదయం ప్రత్యేక అభిషేక పూజలు పూల అలంకరణ వేద పండితులచే నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.అలాగే మండలం లోని రామనపల్లె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామికి వేద పండితులు అభిషేక ప్రత్యేక పూజలు చేసి పూలు అలంకరణ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు గ్రామ ప్రజలతో పాటు ముండ్లపల్లి, ఓబులంపల్లి, రాచినాయపల్లి గ్రామాల ప్రజలు కూడా తరలివచ్చారు.చెన్నూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి వివిధ రకాల పూలతో అలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.అంతేకాకుండా చెన్నూరు ప్రధాన శివాలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. బుడ్డాయిపల్లి,కనపర్తి గ్రామాల్లో కూడా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూరు పెన్నా నది ఒడ్డున తెలిసిన పెన్నా ఆంజనేయ స్వామికి విశిష్ట పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంక రించారు.ఆలయాల్లో కీర్తనలు ఏర్పాటు చేశారు.చివరి వారంతో శ్రావణమాసం ఉత్సవాలు ముగిశాయి.

## కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

**– తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలియ. శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని కూరగాయల మార్కెట్ ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన కమిషనర్ తో మాట్లాడుతూ వర్షం వచ్చినపుడు ప్రజలకు, వ్యాపారస్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, 5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, నాయకులు షబ్బీర్, నంద్యాల హరినాథ్ రెడ్డి, జయలింగారెడ్డి, రామాంజనేయులు రెడ్డి, బూతూరు వెంకట్రామి రెడ్డి, వ్యాపారస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో పసుపులేటి లక్ష్మీదేవి ప్రతిభ



**సింహాద్రిపురం,మేజర్‌న్యూస్ :** విడుదలైన డీఎస్సీ ఫలితాలలో సింహాద్రి పురం మండలం బి. చెర్లోపల్లి చెందిన పసుపులేటి లక్ష్మీదేవి ప్రతిభ కనబరిచింది. లక్ష్మీదేవి గణిత స్కూల్ అసిస్టెంట్ విభాగంలో అనంతపురం జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. ఈ డీఎస్సీ పరీక్షలకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా రెండు వేల మంది పైగా హాజరు కాగా జిల్లాస్థాయిలో పసుపులేటి లక్ష్మీదేవి మూడవ ర్యాంకు కైవశం చేసుకుంది. దీంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మానవత్వంతో కూడిన వీడ్కోలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి మరణించగా ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, ఈశ్వర్, కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు మైకేల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా రక్తదానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు గుర్విరెడ్డి, జీవన్ జ్యోతి విద్యాసంస్థల అధినేత గురు దేవ్ రామిరెడ్డి, బికె శాంత లు జ్యోతి నీ వెలిగించే ప్రారంభించారు. నిర్వాహకురాలు బికె శాంత మాట్లాడుతూ విశ్వ మానవాళి కళ్యాణం కోసం విశేషమైన కృషి చేసిమ ఎందరో మహనీయులలో ఒకరైన తపోమూర్తి దాది ప్రకాశ్ మణి ( సంస్థ ప్రథమ అధ్యక్షురాలు) పుణ్య స్మృతి దినంను విశ్వబంధుత్వదినంగా ప్రతియేటా జరుపుకుంటున్నట్లుగా, నేటి విశ్వబంధుత్వ దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వంతో సంయుక్తంగా నేడు దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాలలో అతిపెద్ద రక్తదాన శిబిరం జరుపుతున్నామని తెలిపారు. కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షులు గురువిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో ఏకకాలంలో ఇటువంటి సామాజిక సేవలను చేస్తున్న బ్రహ్మకుమారిస్ వారిని అభినందించారు. రక్తదానం మహాపుణ్యం అని రక్త దానానికి సాటి మరొకటి లేదని, ప్రతి మనిషి రక్తంలో శక్తి ఉందని, అది ఎదుటివారి ప్రాణాలను రక్షించి ఆశాజ్యోతి ని వెలిగిస్తుందని, అపరిచితులను ఒక్కటిగా మన వారిగా చేస్తుందని తెలిపారు. రక్తదానంతో జీవించటానికి మరొక అవకాశం కల్పించే కారణభూతులైన రక్తదాతలకు హృదయాభి వందనలు తెలుపుతూ ప్రశంశా పత్రాలను అందించారు. సురక్ష స్వచ్ఛంద బ్లడ్ బ్యాంక్ వారు సిబ్బందితో దాతల నుండి 82 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రాష్ట్ర ఆడిట్ శాఖ సీనియర్ ఆడిటర్ మల్లికార్జున రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ కిరణ్, జగదీష్, ఇరిగేషన్ అధికారులు శివకుమార్, సుబ్బారావు, న్యాయవాదులు, వైద్యవిద్యార్థినిలు, హెచ్‌డిఎఫ్సీ బ్యాంక్ అధికారులు, వేద వ్యాస వెంకటేశ్వర రాణి తిరుమల దేవి కళాశాల విద్యార్థులు రక్తాన్ని ఇచ్చారు.

## అమావాస్య సందర్భంగా భస్మార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా ఆలయ ఈ.ఓ., సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితంగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు చాలా ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి కస్తూర్బా పాఠశాల నందు పిల్లల అత్యవసర సహాయార్థం కొరకు 1098 ఫోన్ గురించి, వాటి సేవలు గురించి ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లలకి ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, అలాగే మైనర్ బాలికలకు తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ వివాహాలు చేస్తున్న సమయంలో,, మరియు ఎవరైనా ఆకతాయిలు అమ్మాయిలను టీ జ్ చేయటం,, అసభ్యంగా ప్రవర్తించడం లాంటి చేష్టలు చేసినప్పుడు సమస్యలను ధైర్యంగా, సమర్ధవంతంగా ఎదుర్కోవటానికి ఈ చైల్డ్ హెల్ప్ లైన్ అనేటటువంటి సేవ ఆయుధం లాంటిదని ఈ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు చెప్ప వచ్చని పిల్లలకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సరస్వతి, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్లు శంషాద్, కల్పన, భాగ్య లత, సోషల్ వర్కర్ లక్ష్మీప్రసన్న మహిళా పోలీసు సుగుణ, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భవిష్యత్తు పౌరులుగా ఎదగాలి



**కడప క్రైమ్- మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవాలని చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకోవాలని కడప రెండవ పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సూచించారు. శనివారం నగరంలోని మాసాపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వ్యసనాలపై ప్రస్తుత కాలంలో యువత వాటి వైపు మొగ్గుచూపి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు, సైబర్ నేరాలు తో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, ఇంటర్నెట్ వాడకంలో జాగ్రత్త వహించి అపరిచితుల మెసేజ్లు లింకులు, ఫ్రెండ్ రిక్వెస్ట్ లు నమ్మవద్దని సూచించారు, చిన్న వయసులో వాహనాలు నడపకూడదని రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వివరించారు,విద్యార్థులు భవిష్యత్తు పౌరులని, దేశం అభివృద్ధి వారి మీద ఆధారపడి ఉందని తెలిపారు, మంచి అలవాట్లు పర్యావరణ పరిరక్షణ, ఇతరులకు సహాయం చేయడం వంటి విలువలను విద్యార్థులు పాటించాలని వారికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీఐను కలిసిన టీడీపీ నాయకులు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలానికి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగభూషణ్ ను మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్త సీఐ నాగభూషణ్ కు ఘన స్వాగతం పలుకుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ సంపూర్ణ సహ కారం అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగిరెడ్డిపల్లె సింగిల్ విండో చైర్మన్ శ్రీ గంధం మోహన్ బాబు మండల టీడీపీ అధ్యక్షుడు టక్కోలు కృష్ణా రెడ్డి, భాస్కర్ రెడ్డి,దామోదర్ రెడ్డి మరియు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి" కార్యక్రమం శనివారం ఆగస్టు 23న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు 'టంగుటూరి ప్రకాశం పంతులు' చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టినా కూడా ఉన్నతంగా చదువుకున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులుగారు నియమితులయ్యారని, ఆయన పాలనా కాలంలో ప్రముఖమైన అభివృద్ధి నిర్మాణాలు అయినటువంటి విజయవాడ వద్ద కృష్ణానది పై బ్యారేజీ నిర్మాణం పనులు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగాయని తెలిపారు. స్వాతంత్రోద్యమ నాయకుల్లో తెలుగువాడైన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఒకరు, సంపాదనంతా ప్రజా సంక్షేమానికే ఖర్చు పెట్టారని, మరణించే నాటికి ఆయనకంటూ ఆయన సంపాదించిన ధనం ఏమి మిగల్చుకోలేదు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్ర గురించి కళాశాల విద్యార్థులు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ,అధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఇంజినీర్ శ్రీకాంత్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, డా.ప్రదీప్ కుమార్, కుమారి మాధవి, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి.సుబ్బారెడ్డి, పి.డిడా. రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరానగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

## బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఇందిరానగర్ భద్రాద్రి రామాలయం గుడి ప్రాంగణంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏటూరు రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ హోలీస్టిక్ ఆసుపత్రి వైద్య నిపుణులు సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ మెగా వైద్య శిభిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డాక్టర్ ఎం.డి నవీద్ అహ్మద్,జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ ప్రభంజన్,స్త్రీల వ్యాధి నిపుణురాలు డాక్టర్ శ్రావిక పాల్గొని వైద్య సేవలతో పాటు బిపి,షుగర్, 2డి ఎకో వంటి ముఖ్యమైన పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నారని మండల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకొమ్మదిన్నె సీఐ నాగభూషణం,ఎస్సై శ్రీనివాసులు రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. కావున చింతకొమ్మదిన్నె మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# కష్టానికి ప్రతిఫలం డీఎస్సీలో 25వ ర్యాంకు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన డీఎస్సీ మెరిట్ లిస్టు లో కలసపాడు మండలం లోని కొండపేట గ్రామం కీ చెందిన బింగి వీరమ్మ కుమార్తె అయిన బింగి శివసునిత డిస్సీ లో(ఎస్‌జిటి) పోస్టులలో మెరిట్ లిస్టు నందు 25 వ ర్యాంకు(85.80789 మార్కులు )సాధించినందున కుటుంబ సభ్యులు, బంధువులు మరియు కొండపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తన 7 ఏండ్ల కష్టానికి ప్రతిఫలం దక్కిందని ,తన భర్త నారాయణ సహకారం వల్లే టీచర్ ఉద్యోగం సాధించగలిగానని బింగి శివసునిత భావోద్వేగానికి లోనయ్యారు. తన చెల్లి అయిన బింగి సరస్వతి కూడా 2018 లో డీఎస్సీ ఎస్‌జిటీ నందు టీచర్ ఉద్యోగం సాధించి ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోనీ గాలివీడు మండలంలోని తుమ్మకుంట ప్రైమరీ స్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బింగి వీరమ్మకు ముగ్గురు కుమార్తెలు అందులో ఇద్దరు గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం సాధించారు. ఒక అమ్మాయి సాఫ్ట్వేర్ జాబ్ చేస్తుంది. వీరమ్మ భర్త కాశి లింగమయ్య 2017 లో అనారోగ్య కారణంగా చనిపోయారు. అయినా కూడా ముగ్గురు ఆడపిల్లలని కష్టపడి కుట్టుమిషన్ పనిచేస్తూ పిల్లలు చదివించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ఎంతో కృషి చేశారని బింగి శివసునీత తెలిపారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం

## నినాదాలతో పుర వీధుల గుండా ర్యాలీ



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రెండు సచివాల యాల సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది కలసి సీజనల్ వ్యాదు లైన డెంగీ, మలేరియా, మెదడు వాపు వ్యాధి, ఫైలేరియా, చికున్ గున్యా,, డయే రియా వంటి వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించారు దోమ పుట్ట కూడదు -దోమ కుట్ట కూడదు, దోమ తెరలు వాడండి -దోమ కాటు నుండి రక్షణ పొందండి, అరికడదాం అరికడదాం దోమల వ్యాప్తిని అరికడదాం, ప్రతి శుక్రవారం ౧, డ్రై డే పాటించండి, వడ గట్టిన నీరు త్రాగండి ౧ఆరోగ్యాన్ని కాపాడుకోండి వంటి నినాదాలతో ప్రజలకు ర్యాలీ నిర్వహించి అవగహన కల్పించారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్స్ డి. రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ, సచివాలయం సెక్రటరీ లు కే. రమాదేవి, ఎన్. శశి కళ సచివాలయం సిబ్బంది మరియు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రిమ్స్‌లో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర




**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నాడు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. జమున, వైస్ ప్రిన్సిపల్ డా. విజయభాస్కర్, డా. పెంచలయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో పరిశుభ్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా నీటి కుండల నిర్వహణ, దోమల నివారణ, మంచినీటి వినియోగం మరియు వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత గురించి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ద్వారా విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, స్వచ్ఛతపై ఒక అవగాహనా ర్యాలీ నిర్వహించబడింది మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మరియు సమాజంలో ఆరోగ్యంతో పాటు శుభ్రతపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చవితి నేపథ్యంలో పీస్ కమిటీ మీటింగ్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఈరోజు కడప ఎస్పీ మరియు డీఎస్పీ ఆదేశాల మేరకు చింతకొమ్మ దిన్నె మండలంలోని గ్రామాల పెద్దలు, మతపెద్దలు, వివిధ సంఘాల నిర్వాహకులతో కలిసి పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, విగ్రహాల స్థాపన, ఊరేగింపులు, సమయ పరిమితులు వంటి అంశాలపై సమీక్ష జరగగా, ప్రజల సహకారం మరియు అవగాహనతో సాంఘిక సమరసతను కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో సి. ఐ. నాగభూషణ్, యస్. ఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ యస్. ఐ.ప్రణయ్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీ ఉర్దూలో 6వ ర్యాంకు సాధించిన కరీముల్లా



కలసపాడు - మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన డీఎస్సీ మెరిట్ లిస్టు లో కాశి నాయన మండలం లోని గంగానపల్లె గ్రామం కీ చెందిన షేక్ పాలూరి మహబూబ్ బాషా తల్లి మస్తానమ్మ కుమారుడు కరీముల్లా డిస్సీ ఉర్దూ (ఎస్జీటీ) పోస్టులలో మెరిట్ లిస్టు నందు 6 వ ర్యాంకు) సాధించి నందున కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గంగనపల్లె గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తన కష్టానికి ప్రతిఫలం దక్కిందని , మా తండ్రి మహబూబ్ బాషా మా కుటుంబ. సహకారం వల్లే టీచర్ ఉద్యోగం సాధించగలిగానని కరీముల్లా భావోద్వేగానికి లోనయ్యారు.. కరిముల్లా ఆరవ ర్యాంకు సాధిం చడంతో కాశి నాయన మండలం కలసపాడు మండలం బంధుమిత్రులు ఫ్రెండ్స్ హర్షం వ్యక్తం చేశారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం



కడప టౌన్, మేజర్‌న్యూస్ : నగరంలోని నాగరాజు పేట లో ఉన్న క్యూర్ హాస్పిటల్ నందు ఈనెల 24 వ తేదీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఎముకలు, కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కె.పార్థ సారధి తెలిపారు. శనివారం క్యూర్ హాస్పిటల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం ఉంటుందని చెప్పారు. ఈ శిబిరంలో ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారిని ఉచితంగా పరీక్షిస్తామన్నారు. ఎముకలు విరిగిన వారు, కీళ్ల వాతం సమస్య ఉన్న వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ చంద్రమౌళి విష జ్వరాలు, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, తలనొప్పి, కామెర్లు తదితర సాధారణ వ్యాధులకు ఉచితంగా పరీక్షించి తగు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే ఎముకల లవణ సాంద్రత పరీక్ష ఉచితంగా చేస్తామని తెలిపారు. వివరాలకు 9553102102 అనే సెల్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

# కొండ ఆంజనేయ స్వామికి విశేష పూజలు

### అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించిన భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల కదిరి రోడ్డు డంపింగ్ యార్డ్ సమీపంలో ఈ శ్రావణ మాసంలో నూతనంగా కొలువైన కొండ అభయ ఆంజనేయస్వామి వద్ద విశేష పూజలు అభిషేకాలు, అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా నిర్వహించారు. ఈ కొండ అభయ ఆంజనేయ స్వామి వద్ద ఐదవ శనివారం శాస్త్రుతంగా సాంప్రదాయబద్ధంగా విగ్రహానికి మొదటి పంచామృత అభిషేకాన్ని భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హిందూ జేఏసీ సభ్యులు వంగల శశి భూషణ్ రెడ్డి రెడ్డి, భాను ప్రకాష్, మహేష్, చదలవాడ శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చిక్కని హరి, సుబ్బారెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆమె భక్తులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద్ కార్యక్రమాలను స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కణం పల్లె గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

### డివైఎఫ్ఐ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయం
### సీమాంక్ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి

బద్వేల్ మేజర్‌న్యూస్ : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమంచేపట్టడం అభినందనీయమనిసీమాంక్ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి.. తెలిపా రు. అదేవిధంగాడివైఎఫ్ఐ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల సభ్యులనుఅభినందించారు. శనివారంభారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డా., బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణమునందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీమాంక్ హాస్పిటల్ సూపరిడెంట్ సుబ్బారెడ్డి, శ్రీ చక్ర హాస్పిటల్ డాక్టర్ చక్రధర్ రెడ్డి,ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయ్ కుమార్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకత్వం పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రస్తుతం పచ్చదనం లోపించి పట్టణాలు విస్తరిస్తూ మొక్కలను నరికి వేయడంతో వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల జీవన విధానం ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేస్తూ, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పర్యావరణం, పచ్చదనంపై కేంద్రీకరించి చదువుతున్న పాఠశాలలో, నివాస గృహాలలో మొక్కలు నాటి మన చుట్టూ ఉన్న ప్రాంతాన్ని మంచి ప్రాణవాయువును అందించే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచుటకు కృషి చేయాలని, డివైఎఫ్ఐ నాయకత్వం సమాజ సేవలో భాగస్వామ్యం అయ్యి పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని రానున్న కాలంలో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యం.లతాదేవి, అధ్యాపకులు శారద, ఖిరున్నీసా, షకీరా, భారతి,లక్ష్మీదేవి,లలిత,చెన్నమ్మ, సీమాంక్ హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ బ్రహ్మయ్య, సిఐటియు పట్టణకన్వీనర్కె.నాగేంద్రబాబు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, ముడమాల ఓబుల్ రెడ్డి,నాయకులు యువరాజు,రాజు, ఎస్.కె ఖలీల్, సుధాకర్, పాతిమా పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ఘనంగా సప్త శనివార వ్రత పూజలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రావణ చివరి శనివారం సప్త శనివార వ్రతపూజలు ప్రారంభ మయ్యాయి ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ శర్మ , పవన్ కుమార్ శర్మలు పాల్గొని పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేక తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లోమహిళ భక్తులు ఆలయ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం




పోరుమామిళ్ల - మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని మేజర్ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమములో భాగంగా వర్షాకాల పరిశుభ్రత అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించడంతో పాటు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటిస్తే చక్కటి ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందన్నారు. తమఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఈవో ఓబులేష్, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి బి సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం వీధిలో పాతూరు )ఐటికల ప్రసాద్ కు చెందిన ఎస్ వి బి సూపర్ మార్కెట్ ను శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన రాకతో బాణాసంచా పేల్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,సొసైటీ అధ్యక్షుడు సాంబశివరెడ్డి, తెలుగుదేశం నాయకులు మేకల సుధాకర్ , టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ , గంగరాజు తదితరులు ఉన్నారు.

# నిరాశ్రయులు, వృద్ధులకు అన్నదానం



కడప టౌన్, మేజర్‌న్యూస్ : నగరంలోని అరవింద్ నగర్ వాస్తవ్యులు మూలే రామ సుబ్బారెడ్డి హెడ్మాస్టర్,వారి ధర్మపత్ని మూలే కౌసల్య లవవివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నప్రసాదం అందించారు. అన్నదానం చేసిన రామసుబ్బారెడ్డి, కౌసల్య కు నిరాశ్రయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమవర్షిణి ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి,పుట్ట పురుషోత్తం, రెడ్డి లక్ష్మణ్, వెంకట సురేష్ బాబు,టైలర్ రవి,రామ్మోహన్,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దువ్వూరుమండల వాసుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే పుట్టా

**– దువ్వూరు నుంచి పొద్దుటూరుకు ఆర్టీసీ బస్సు – ఆకు పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా దువ్వూరు టౌన్ మరియు చుట్టూ పక్కన గ్రామాల ప్రజలు ప్రొద్దుటూరు వెళ్లేడానికి ఎటువంటి ఆర్టిసి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి విషయం తెలుసుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెంటనే రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి 24 గంటల వ్యవధిలోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది. అలాగే ఇవాళ ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి జెండా ఊపి బస్సును ప్రారంభించటం జరిగింది. ఆర్టీసీ బస్సులో ఉన్నటువంటి మహిళలతో ఉచిత ప్రయాణం పథకం అమలు గురించి అడగగా, మహిళలు అందరు తమ సంతోషాన్ని వ్యక్తం చేసినారు. ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ఈ పథకం అమలు చేయటం పట్ల తమ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ సందర్బంగా దువ్వూరు ప్రజలు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, ఆర్టీసీ అధికారులు,టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబు, దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు పోలు రామమోహన్ రెడ్డి, కేసీ కెనాల్ నీటి సంఘం చైర్మన్ కోనేటి హరినాథ్ , నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కారపు రెడ్డి



సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఆశీర్వాదం, టిడిపి నాయకులు పొలిమేర రవీంద్రారెడ్డి, తాహిర్ హుస్సేన్, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, పి ప్రతాప్ నాయుడు, బాలయ్య పల్లె వీరన్న యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

**– వేంపల్లె సీఐ టి.నరసింహులు**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని వేంపల్లె సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. శనివారం పట్టణంలోనీ పలుచోట్ల ట్రాఫిక్ నిభందనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సమిష్టి కృషితోనే స్వచ్ఛంద స్వర్ణాంధ్ర సాధ్యం

**- ఎంపీపీ రమాదేవి**




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెల్లిదండ్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాన్న కార్యక్రమంలో భాగంగా లింగాల ఎంపీపీ అలవలపాడు రమాదేవి మరియు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ అలవలపాడు రమాదేవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అన్నది నెలకి ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని అది మన జీవితం లో భాగం కావాలని ఆమె అన్నారు. గ్రామాలని పరి శుభ్రంగా ఉంచుకోవడం లో యువత గ్రామస్థులు ముందుకు రావాలని అప్పుడే స్వర్ణంద్ర స్వచ్చంద్ర కల సాకారం అవుతుందని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులతో గ్రామస్థులతో స్వచ్చంద్ర స్వర్ణంద్ర ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మఠం అభివృద్ధిపై ప్రజాభిప్రాయాన్ని అడిగిన ఎమ్మెల్యే

**శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని కని విని ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తా  పుట్టా**

**అభివృద్ధిపై ఎండోమెంట్ కమిషనర్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే**

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కొందరు స్థానికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తే బాగుంటుంది అనే దానిపై ఒక్కొక్కటిగా నోట్ చేసుకోవడం జరిగినది. ప్రధానంగా మాడవీధులను అభివృద్ధి చేయడం, బ్రహ్మంగారి నివాసం, బ్రహ్మంగారి జింక కొమ్ముతో ఒక్క రోజులో తవ్విన బావి, పోలేరమ్మ రచ్చబండ, మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి, భక్తుల విశ్రాంతి భవనం, బ్రహ్మ సాగర్ రోడ్ పోలేరమ్మ రోడ్ మల్లేపల్లి రోడ్డు వెడల్పు తో డివైడర్ ఏర్పాటు, భక్తులకు లాకర్ల సదుపాయం, ఇలా 28 అభివృద్ధి పనులను ఒక ప్రాణాలికగా తయారు చేయడం జరిగినది .ఇంకా అవసరమైన అభివృద్ధి పనులు చేసేందుకు సిద్ధమని ఎమ్మెల్యే స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. నా సొంత మండలాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎవరు అడ్డంకులు చేసినా వాటిని అధిగమించి బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఏపీ టూరిజం వారి తరఫున మండల కేంద్రంలో టూరిజని డెవలప్మెంట్ చేసేందుకు టూరిజం అధికారులు బ్రహ్మంగారిమఠంలో పర్యటించారు దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో కలిసి బ్రహ్మంగారి మఠం ప్రాంగణాన్ని పరిశీలించారు. అభివృద్ధి కొరకు ఎలాంటి పనులు చేపట్టాలని కమిషనర్ తో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డిప్యూటీ కమిషనర్ పట్నం గురు ప్రసాద్,



అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున,ఏపీ టూరిజం డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాసులు యాదవ్, ఏపీ టూరిజం డెవలప్మెంట్ అధికారి విజయకుమార్, పంచాయతీ రాజు డి మధుసూదన్ రావు, బ్రహ్మంగారిమఠం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య చారి, పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి ,శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి మఠం ఈవో జగన్మోహన్ రెడ్డి, శ్రీ కొండా సింగరాయ స్వామి ఈవో రామలింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, ముడమల పోలిరెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివరెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, ప్రభాకర్ యాదవ్ ,పూజ శివయ్య యాదవ్, ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, శ్రీనివాసులు,బోలా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావునికి జయంతి వేడుకలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, 'ఆంధ్ర కేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా యస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు గారు 1872 ఆగష్టు 23 న ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసారన్నారు, నిరుపేద కుటుం బంలో జన్మించి కష్టపడి చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్య మంత్రి అయిన ధీరోదాత్తుడు, టంగుటూరి ప్రకాశం పంతులు. 1940, 50 లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరని ఆయన కొనియాడారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి ఎదురుగా వెళ్లి తన గుండెను చూపించి 'ఆంధ్ర కేసరి' అని కీర్తి గడించారని ఏ.ఆర్ అదనపు ఎస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాస రావు, డి.పి.ఓ ఏ.ఓ కె.వెంకటరమణ, ఆర్.ఐ లు వీరేష్, టైటస్, శివరాముడు ,శ్రీశైలరెడ్డి, ఆర్.యస్.ఐ లు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా పట్టణంలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెన్నానది తీరంలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా వెండికవచాలు, రంగురంగుల పూలదండలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించేందుకు ఉద యం నుంచి బారులు తీరారు. ఆలయ నిర్వా హకులు భక్తులకు తీర్థ ప్రసా దాలను అందచేశారు. అలాగే పాతమార్కెట్లోని శ్రీ ఆంజనేయస్వామి టుటౌన్ ఆలయంలో, సమీసంలోని, బుడ్డాయపల్లెలోని, కొర్రపాడు రోడ్డు, రామేశ్వరం, మైదుకూరు రోడ్డులోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అన్న క్యాంటీన్‌ను సందర్శించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టిబి కాంప్లెక్స్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను శనివారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, సౌకర్యాలు ఎలా ఉన్నాయి, భోజనం బాగా పెడుతున్నారా లేదా, ఆహార నాణ్యతలో లోపం ఏమన్నా ఉందా అని అక్కడ భోజనం చేసే పేదలతో మాట్లాడుతూ ఆహార నాణ్యతలో లోపాలు ఉన్నా,ఇక్కడ భోజనం చేసే పేద వారికి మంచి నీరు అందుబాటులో లేకున్నా, సౌకర్యాలు సరిగా లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులకు, అన్న క్యాంటీన్ సిబ్బందికి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే మొదట కేవలం 5 రూపాయలకే పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అక్కడ భోజనం చేసే పేదలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కొండయ్య, 5 వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల మాజీ డైరెక్టర్ సిద్దయ్య, నాయకులు నంద్యాల హరినాథ్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి,బూతురు వెంకట్రామి రెడ్డి,మున్సిపల్ అధికారులు,అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన




**చింతకొమ్మదిన్నె- మేజర్‌న్యూస్ :** ఈరోజు కొలుమలపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో "చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098" పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు 1098 నెంబర్ యొక్క ప్రాముఖ్యత మరియు వినియోగం గురించి వివరంగా తెలియ జేయబడింది. పిల్లలు ఏవైనా సమస్యలు ఎదుర్కొన్నప్పుడు, బాల్యవివాహాలు చేయాలన్న ప్రయత్నం కనిపించినప్పుడు, ఎవరైనా పిల్లలపై వేధింపులకు పాల్పడినప్పుడు లేదా చైల్డ్ అబ్యూజ్ చేసినప్పుడు వెంటనే 1098 కు కాల్ చేయాలన్న సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు తమ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలని, ఈ నెంబర్ ద్వారా అవసరమైన సహాయం పొందవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రమాదేవి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి , లక్ష్మీదేవి , ఐసిపిఎస్ నుండి సోషల్ వర్కర్ లక్ష్మీ ప్రసన్న , అంగన్వాడి కార్యకర్తలు, స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండేపి టిడిపి విస్తృత స్థాయి సమావేశం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కొండేపి పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది,ఈసమావేశానికి కొండేపి శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షత వహించగా, జోనల్ కోఆర్డినేటర్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సంస్థాగత ఎన్నికలు 2025 విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో బలమైన అనుబంధం కలిగి పార్టీని బలపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. వేదిక పసుపురంగులో కళకళలాడగా, వందలాది కార్యకర్తలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు నేతలు నందమూరి తారకరామారావు, దామచర్ల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి

**వామపక్ష పార్టీలకు తీరని లోటు.**

**మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి**



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు యోధుడు వామ పక్ష పార్టీలకు సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు అని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలు కలిగిన అఖిలభారత విద్యార్థి సమైక్య నుంచి ఆయన ప్రస్థానం మొదలైంది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో క్రమక్రమంగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదగడం జరిగింది . రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది అన్నారు. నిడారంబురుడు నిస్వార్థ ప్రజా సేవకుడు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఐ పార్టీ జాతీయ నాయకుడిని కోల్పోవడం బాధాకరమ న్నారు. ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేనివి అన్నారు. సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న ప్రస్తుతం నాగూర్ కర్నూలు జిల్లాలోని కొండ్రావుపల్లిలో సురవరం వెంకట్రాంరెడ్డి ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు. విద్యార్థి దశ నుంచే వామపక్షాల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించేవారు. పోషిస్తూ పాల్గొనేవారు. ఆత్మకు శాంతి కలిగించాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఒంగోలు కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య , జిల్లా కలెక్టర్ శ్రీ తమీమ్ అన్సారియ తో కలిసి పాల్గొన్నారు ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహింపాల్గొన్నార అందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ-వ్యర్థాలు - రీసైకిల్ అనే నినాదంతో ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను అభివృద్ధి చేసి, సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చని ఆయన పేర్కొన్నారు. పాడైన కంప్యూటర్లు, టీవీలు, మొబైల్ పరికరాలు వంటి ఈ-వ్యర్థాలను యథేచ్ఛగా పడేయకుండా, మున్సిపాలిటీలు మరియు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఏజెన్సీలకు అందజేయాలని సూచించారు. ఈ- వేస్ట్‌ను సక్రమంగా నిర్వహించడం ద్వారా కాలుష్యం తగ్గి, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని, తద్వారా స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించవచ్చని వివరించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.

# చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహనా

**సూపర్వైజర్లు,వై సుబ్బమ్మ, పి విజయ కుమారి**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** బాలలకు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు వై సుబ్బమ్మ పి విజయ కుమారి అన్నారు. కమలాపురం ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు, పి విజయ్ కుమారి వై సుబ్బమ్మ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ పై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని బిక్షాటన చేసే పిల్లలు కనిపించినా,బాల్య వివాహంలు జరిగినా 1098కి సమాచారం ఇవ్వాలని,1098కి ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయాని తెలిపారు. పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే వారు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని,18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలు అనేక రకాల సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను వివరించడంతోపాటు సమాజంలో జరుగుతున్నటువంటి ప్రతి విషయాలపైన అవగాహన పెంపొందించు కోవాలని అనాలోచిత తొందరపాటు నిర్ణయాలతో చక్కటి భవిష్యత్తును కోల్పోకూడదని, మంచి చెడులను గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బంది వై విజయ కుమారి, లక్ష్మీ ప్రసన్న, గ్రామసచివాలయ మహిళా పోలీస్,,అధ్యాపకులు, పాల్గొన్నారు

# హెచ్ఐవిపై అవగాహన



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై మరింత అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిఐఈఓ టీఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. ఏపి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా శనివారం జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో, డివిజనల్ స్థాయిలో జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మాత్రమే స్థానిక గవర్నమెంట్ జూనియర్ ఇంటర్ గర్ల్స్ కాలేజీలో ఈ పోటీలు జరిగాయి. కడప నందు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జనాభాలో హెచ్ఐవి, సుఖవ్యాధులు(ఎస్టీఐ) ల గురించి పరిజ్ఞానం, అవగాహన పొందించండానికీ, సురక్షిత పద్ధతులు పాటించడానికీ, హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు ప్రజల్లో, స్టూడెంట్స్ అవగాహన కల్పస్తున్నామని చెప్పారు. తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నాకో ఆదేశాలకనుగుణంగా జిల్లాలలో అవగాహనా కార్యక్రమాల్ని చేపడతామని తెలిపారు. తరువాత విజేతలను ప్రకటించడం జరిగింది. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ గారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి నియంత్రణలో వైద్య శాఖ వివిధ రకాలైన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పీవీ ప్రసాద్,సాదిక్,సిలార్,సిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్, వారి సిబ్బంది, లింక్ వర్కర్, వారి సిబ్బంది పాల్గొన్నారు

# ఎరువుల దుకాణంలలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మైదుకూరు మండల పరిధిలో గల ఎరువుల దుకాణములను జిల్లా కలెక్టర్ మరియు కడప రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం కడప విజిలెన్స్ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు,స్థానిక సి.ఐలతో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మరియు శ్రీ సాయి లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల నందు గల ఎరువులకి సంబంధించిన రికార్డులను పరిశీలించడమైనది. అదే విధంగా ఎరువుల ధరలు ఎం ఆర్ పి ముద్రణ విషయాలను కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టాక్ రికార్డులు స్వల్ప తేడాలు ఉన్నందున పై దుకాణ యజమానలకు అమ్మకము నిలువుదల నోటిసును ఇవ్వడం జరిగింది. అమ్మకము నిలుపుదల చేసిన సరుకుల వివరములు :- 1. లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాప్ లో 55వేల 385రూపాయల విలువగల 9.41 మెట్రిక్ టన్నులు యూరియా ను 2. శ్రీ సాయి లక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ లో 53వేల 300రూపాయల విలువగల 10 మెట్రిక్ టన్నులు యూరియాను నియమ నిబంధనలకు అనుగుణంగా ఎరువులను రైతులకు అమ్మవలయునని మరియు యూరియా బస్తా ఎంఆర్పీ ధర ప్రభుత్వం వారు నిర్ణయించిన దాని ప్రకారం అనగా 266.50 ధర అమ్మ వలనని అలాగే ఏ ఇతర రకాలైన ఎరువులను తీసుకోమని బలవంతం చేయరాదని అలా చేసిన ఎడల టోల్ ఫ్రీ నెంబర్ 8331057300 కి ఫిర్యాదు చేయగలరని తెలియజేయడమైనది. ఈ తనిఖీలలో కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం.చంద్ర నాయక్, మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి ,విజిలెన్స్ సిఐ ఎం.శివన్న, పట్టణ సీఐ రమణారెడ్డి , మండల వ్యవసాయ అధికారి శ్రీ బాల గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర భాగస్వాములై స్వచ్ఛ పరిశుభ్రత పాటిద్దాం

## అవగాహన ర్యాలీ




పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని ప్రతి పౌరుడు బాధ్యతగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములై మన ఇంటి పరిసర ప్రాంతాలలో చుట్టుపక్కల స్వచ్ఛ పరిశుభ్రత పాటిద్దాం అని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం 9:30 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా వర్షాకాలంలో రాబోయే వ్యాధులను గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలుతమ ఇళ్ళు, పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవడం మరియు నీటి నిల్వలు అధిక శాతం లేకుండా జాగ్రత్త వహించడం ద్వారా అనారోగ్య సమస్యల వారి నుండి విముక్తి కలుగుతుంది అన్నారు. అంతేకాకుండా రానున్నది వర్షాకాలం కాబట్టి ఇంటి పరిసర ప్రాంతాలలో మురికి నీరు నిలువ లేకుండా అదేవిధంగా చెత్తను చెత్త వాహనాలను వాడుకొని అందులో వేయాలన్నా రు. ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్య సమస్యల గురి కాకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంద ని, మలేరియా డెంగు వివిధ రకాల ప్రాణాంతకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్,కో.ఆప్షన్ సభ్యులు చంద్ర మౌళి,మానవత సభ్యులు కొండారెడ్డి, బ్లడ్ బ్యాంక్ రాజు,మెప్మా సిబ్బంది,మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెష్మన్ ఇండక్షన్ కార్యక్రమం

### పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కలిగించిన ప్రత్యేక కార్యక్రమం



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనే నినాదంతో, కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెష్మన్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పర్యావరణంపై ప్రత్యేక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన వృక్షశాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్. ఏ. మధుసూదన్ రెడ్డి హాజరై, తన విలువైన ప్రసంగంతో విద్యార్థుల్లో పర్యావరణ ప్రేమను రేకెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ చర్యల వలన ఏర్పడుతున్న గ్లోబల్ వార్మింగ్, గాలి కాలుష్యం, జీవవైవిధ్యం నష్టం వంటి పరిణామాలను ప్రస్తావించారు. ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే యువత ముందుకు రావాలని, సుస్థిర జీవన శైలిని అవలంబించాలన్నారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి చెట్లు మరియు ఔషధ మొక్కల ప్రాధాన్యతను వివరించుతూ, "ప్రతి మొక్క నాటడం ఆరోగ్యకరమైన భూమి వైపు అడుగుపెట్టినట్లే" అని అన్నారు. చెట్లు ఆక్సిజన్ విడుదల చేసి, కార్బన్డయాక్సైడ్‌ను గ్రహించి, భూమిని తాపం నుండి రక్షిస్తాయన.

# సూర్య ఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని

### అవగాహన సమావేశంలో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి సూర్య ఘర్ మిత్ర యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పథకంపై కడపలో శనివారం జరిగిన అవగాహన సమావేశంలో శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి లు మాట్లాడుతూ సూర్య మిత్ర పథకం ద్వారా గృహాలకే కాకుండా చిన్న వ్యాపారాలు, వ్యవసాయ రంగానికి కూడా విశేష ప్రయోజనం చేకూరుతుందని, జిల్లాలో విద్యుత్ వినియోగానికి దీర్ఘకాలిక భద్రత లభిస్తుందని వారు చెప్పారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరే విధంగా ఈ పథకం రూపు దిద్దుకుందని అన్నారు. ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లు తక్కువ రావడంతో పాటు విద్యుత్ వినియోగానికి మించి విద్యుత్ ఉత్పత్తి అయితే బిల్లు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ పథకం అతి తక్కువ వడ్డీతో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండేలా పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ముందుగా సోలార్ ఎనర్జీ వినియోగం, లాభాలు, విద్యుత్ ఖర్చుల తగ్గింపు అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం సూర్య మిత్ర పథకం గోడపత్రాలను ఆవిష్కరించారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణ కోసం అనుమతులు తప్పనిసరి

- గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యం
- కమిటీ మెంబర్ల దే బాధ్యతలు - ఎస్ ఐ వినోద్ కుమార్



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలం లో వినాయక ఉత్సవాల అనుమతుల కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా వెబ్సైట్ను ప్రారంభించిందని... సదరు వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు దువ్వూరు సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. ఈ అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గణేష్ ఉత్సవాలు నిర్వహించే కమిటీ నిర్వాహకులుగణేష్ ఉత్సవ్, వెబ్సైట్ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మంటప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. నిమజ్జనం రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, నిమజ్జనం లో మద్యం సేవించి పాల్గొనకూడదు అని ఎస్ ఐ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలో విగ్రహాల కమిటీ మిమ్మల్ని పూర్తి బాధ్యత వహించాలి అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ భూషణం , స్థానిక పోలీస్ సిబ్బంది, అన్ని గ్రామాలలోని వినాయక స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ బద్ధంగా నరసింహుడికి ముగిసిన శ్రావణమాసం పూజా కార్యక్రమాలు

### కూరగాయలతో తులసి ఆకులతో అలంకరణలో దర్శనమిచ్చిన నరసింహుడు..



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రావణ మాసం ప్రారంభంతో నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు . శ్రావణమాసం ఐదవ చివరి శనివారం అమావాస్య సందర్భంగా వైభవంగా పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో స్వయంబు నరసింహస్వామికి అమ్మవార్లకు అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక పలు రకాల పూలతో అలంకరణ అదేవిధంగా పలు రకాల కూరగాయలతో, కరివేపాకు తో ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ శ్రావణమాసంలో స్వామివారికి అంగరంగ వైభవంగా పలు రకాల విశేష పూజలు నిర్వహించామని, ముఖ్యంగా అమావాస్య రోజున శనివారం కావున స్వామివారికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించి ఈ యొక్క శ్రావణ శనివార అమావాస్య చాలా అరుదుగా వస్తుందని ఇటువంటి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన పితృశాప దోషాలు తొలగిపోయి, ఏలినాటి శని దోషాలు కూడా తొలగిపోతాయని ఎంతో ప్రగాఢమైనటువంటి నమ్మకంగా పురాణ కాలం నుంచి భావిస్తున్నారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు రాజుపాలెం గ్రామనికి చెందిన వెలిగేళ్ల ప్రముఖ ఉద్యోగి రాజేంద్ర వర్మ ధర్మపత్ని నాగ హర్షవర్ధని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# అర్బన్ సీఐ లింగప్ప గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్



బద్వేల్ మేజర్‌న్యూస్ : అర్బన్ సీఐగా నూతనముగా పదవీ బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ లింగప్ప ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ కూడా చైర్మన్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సింగసాని గురు మోహన్ కలిసిఅలువా తో సత్కరించి అభినందనలు తెలియజేసారు. సత్కరించిన వారిలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య , 35వ వార్డు ఇన్చార్జి బిజ్జం రమణయ్య , 1 వ వార్డు ఇంచార్జి ఆవుల శ్రీనివాసులు 17వ వార్డు ఆడిటర్ గండికోట శివకుమార్ పిచ్చయ్య, గనుమంతు బాబు, తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# 31న ఎస్టీయు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం



మైదుకూరు మేజర్‌న్యూస్ : ఈనెల 31వ తేదీన మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ నందు ఎస్టీయు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు ఎంఆర్సి ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 31వ తేదీ జరిగే ఎస్టియు ద్వితీయ కార్యవర్గ సమావేశములో మాజీ ఏమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ .సాయి శ్రీనివాస్,మల్లు రఘునాథ రెడ్డి పాల్గొంటారు కాబట్టి సమావేశాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను విడనాడి, డీఎస్సీ 2025 నియామకాల్లో పారదర్శకత పాటించాలని, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐ ఆర్ డి ఏ ను ప్రభుత్వం ప్రకటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపారాల వెంకటసుబ్బయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి. మల్లేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బి. కే. సురేష్, మైదుకూరు రీజనల్ కన్వీనర్ వెంకటేశ్వరరాజు, మైదుకూరు ఎస్టియు మండల అధ్యక్షులు రమణయ్య,కార్యదర్శి చెన్న కేశవ, ప్రసాద్, సీనియర్ నాయకులు గంగారపు చంద్ర శేఖర్ ,యు. రవీంద్ర రెడ్డి,మూడే సురేంద్రనాయక్,నాగరాజు కుమార్, కిరణ్ కుమార్,నారాయణ ప్రసాద్ ,మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనకై జరిగే ధర్నా జయప్రదం చేయండి - యుటీయఫ్ పిలుపు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని 2004 సెప్టెంబర్ ఒకటి నుంచి నియామకం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని అయితే 2003 లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఫలితాలను వెల్లడించినప్పటికి ప్రభుత్వమే నియామక ఉత్తర్వులు ఇవ్వడంలో ఆలస్యం చేసిందని తెలిపారు. అభ్యర్థుల వైపు నుండి ఎటువంటి తప్పిదాలు లేకపోయినప్పటికీ 2003 డిఎస్సి ఉపాధ్యాయులు పాత పెన్షన్ పరిధిలో ఉండాల్సినప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల నూతన పెన్షన్ విధానంలోకి నెట్టి వేయబడ్డారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు పరిచిందని అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ 11 వేల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పాత పెన్షన్ అమలులో తీవ్ర జాప్యం చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంలోని ముగ్గురు సివిల్ సర్వీసెస్ అధికారులకు మాత్రం



పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచిందని ఉద్యోగ ఉపాధ్యాయులకు మాత్రం మొండి చేయి చూపిందన్నారు. అధికారంలోకి రాకముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అనేక సందర్భాలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానం అమలు పరుస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సమస్య పరిష్కారంలో పురోగతికి చూపడం లేదన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన సమస్య పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా అలసత్వం ప్రదర్శిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పాత పెన్షన్ అమలు పరుస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 25వ తేదీ సోమవారం విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎరువులు అధిక రేట్లకు అమ్మితే చర్యలు తప్పవు ఏడిప నరసింహారెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** ఎరువుల దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే రైతులకు ఎరువులను విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని ఏడిప నరసింహారెడ్డి తెలిపారు శనివారం సాయంత్రం నగర పంచాయతీ పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ పిసి సుధాకర్ మరియు పోలీసులు వ్యవసాయ శాఖ సిబ్బంది కలిసి ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు డీలర్లు రైతులకు . ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని దుకాణదారులకు ఆదేశించడం జరిగిందనారు. ఈ ఖరీఫ్ సీజన్ కి గాను కమలాపురం మండలం లో 291 మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందని ఇప్పటివరకు ఎటువంటి కొరత రాలేదని తెలియజేశారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించినట్లు రుజువైతే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.. రైతులు రసాయనక ఎరువులను అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని, తెలియజేశారు. అధికంగా యూరియా పంటలకు వేసినట్లయితే చీడపీడల ఉధృతి పెరుగుతుందని దీనివల్ల రైతులు దిగుబడి తగ్గి,నష్టపోతారని తెలియజేశారు. రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని నానో యూరియాను పంటలకు పై పాటుగా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. కావున రైతులెవరు యూరియా కొరత ఉందని ఆందోళన చెందనవసరం లేదని రైతు సేవా కేంద్రాలలోనూ మరియు ప్రైవేటు డీలర్ల వద్ద అవసరం మేరకు పంపిణీ చేస్తారని తెలిపారు. సిఐ రోషన్ ఎస్సై విద్యాసాగర్ రావు మండల వ్యవసాయ అధికారి సరస్వతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్థానాలు కేటాయించాలి

## -యుటియఫ్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల కంటే ముందే కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్థానాలను కేటాయించడంతోపాటు బదిలీ పొందిన ఎస్జీటీ పోస్టులను మాత్రమే డీఎస్సీ కి చూపించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో గణితం మరియు ఇంగ్లీష్ మిగులు ఉపాధ్యాయులకు డీఎస్సీకి ముందే శాశ్వత స్థానాలను కేటాయించవలసిందిగా కోరారు. శాశ్వత స్థానాలు లేని పక్షంలో డీఎస్సీ కొరకు కేటాయించబడుతున్న ఖాళీలను ప్రదర్శించి మరొక మారు కౌన్సిలింగ్ నిర్వహించవలసిందిగా కోరారు. అలాగే బదిలీ పొంది రిలీవర్ లేని కారణంగా పాత స్థానాలలోనే పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల స్థానాలను మాత్రమే డీఎస్సీలో ఖాళీలుగా చూపి బదిలీ పొందిన ఉపాధ్యాయులు కొత్త స్థానాలకు వెళ్ళుటకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. చాలామంది యస్జిటి ఉపాధ్యాయులు బదిలీ పొంది కూడా రిలీవర్ లేని కారణంగా పాత స్థానాల్లోనే కొనసాగుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వారి సమస్యలను పరిశీలించి తగు న్యాయం చేయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక పండుగను జరుపుకోండి

## డి.ఎస్పి రాజేంద్రప్రసాద్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక పండగను, నిమర్జనాన్ని జరుపుకో వాలని వినాయక ఉత్సవ కమిటీలకు మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పండుగను



కుల మతాలకతీతంగా శాంతిభద్రతల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని డి.ఎస్పి తెలిపారు. వినాయక విగ్రహాల పెట్టడానికి, ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని అయన తెలిపారు. విగ్రహాల వద్ద, విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాల వద్ద గాని, నిమజ్జనంలో గాని ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. విగ్రహాల అనుమతికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు పోలీసులు వచ్చి విగ్రహ ఏర్పాటు , ప్రదేశాలు పరిశీలించి కమిటీతో మాట్లాడి అనుమతిస్తారు. విగ్రహ ఏర్పాటులో, నిమజ్జనంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కమిటీ వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పండగ మొదలుకొని నిమజ్జనం పూర్తి అయ్యేవరకు కమిటీ వారిదే పూర్తి బాధ్యతన్నారు. ఈ సమావేశంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.

# ఎరువులు దుకాణాలలో రెవిన్యూ అధికారుల తనిఖీలు

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని పలు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ యన్.కృష్ణారెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయించాలని, విక్రయాలన్నింటికీ విధిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని



ఆదేశించారు. సరైన బిల్లులు ఇవ్వని, అమ్మకాల రికార్డులు నిర్వహించని దుకాణుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు.

# వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా స్థానిక కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని భౌతిక శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. సహదేవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ సలీం బాషా మాట్లాడుతూ విద్యార్థినులు వర్షాకాలంలో నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ప్రజలకు ఈ వ్యాధుల పట్ల, పారిశుధ్యము, పరిశుభ్రత గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ నీటి ద్వారా సంక్రమించే వ్యాధులైన కలరా, డయేరియా మొదలైన వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి వాటిని ఎలా నివారించాలని తెలిపారు. అన్ని అంటు వ్యాధులలో 17% కంటే ఎక్కువ వెక్టర్-బోర్న్ వ్యాధులు కారణమవుతాయని, దీని వలన ఏటా 700 000 కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తాయని. అవి పరాన్నజీవులు, బ్యాక్టీరియా లేదా వైరస్‌ల వల్ల సంభవిస్థాయిని తెలిపారు. మలేరియా అనేది అనోఫెలిన్ దోమల ద్వారా సంక్రమించే పరాన్నజీవి సంక్రమణ . ఇది ప్రపంచవ్యాప్తంగా 249 మిలియన్ల కేసులకు కారణమవుతుందని మరియు ప్రతి సంవత్సరం 608,000 కంటే ఎక్కువ మరణాలకు కారణమవుతుందని అంచనా. ఎక్కువ మరణాలు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో



సంభవిస్తాయని తెలిపారు. డెంగ్యూ అనేది ఏడిస్ దోమల ద్వారా సంక్రమించే అత్యంత ప్రబలమైన వైరల్ ఇన్ఫెక్షన్ . 132 దేశాలలో 3.9 బిలియన్లకు పైగా ప్రజలు డెంగ్యూ బారిన పడే ప్రమాదం ఉందనీ ప్రతి సంవత్సరం 96 మిలియన్ల లక్షణాల కేసులు మరియు 40,000 మరణాలు సంభవిస్తున్నాయని అంచనా. వైరస్ వాహకాల ద్వారా సంక్రమించే ఇతర వైరల్ వ్యాధులు చికున్‌గున్యా జ్వరం, జికా వైరస్ జ్వరం, పసుపు జ్వరం, వెస్ట్ నైల్ జ్వరం, జపనీస్ ఎన్సెఫాలిటిస్ (అన్నీ దోమల ద్వారా సంక్రమిస్తాయి), టిక్-బోర్న్ ఎన్సెఫాలిటిస్ (టిక్ ద్వారా వ్యాపిస్తుంది) మరియు ఒరోపౌచ్ జ్వరం (కులికోయిడ్స్ ఈగలు వ్యాపిస్తాయి)వెక్టర్ ద్వారా సంక్రమించే అనేక వ్యాధులను రక్షణ చర్యలు మరియు సమాజ సమీకరణ ద్వారా నివారించవవచ్చునని తెలిపారు.

# ఆంధ్ర కేసరి టంగుటూరికు ఘన నివాళి



**కడప టౌన్ ,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు భారత దేశ స్వాతంత్ర సమరయోధుడని ప్రముఖ గాయకులు భాష అన్నారు. శనివారం స్థానిక జి.రామారావు వీధిలోని భాషా ఆర్ట్స్ కార్యాలయంలో టంగుటూరి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు విశేష సేవలందించారని కొనియాడారు. ఆంధ్ర కేసరి అనే బిరుదు అందుకున్న మహా నాయకుడు ప్రకాశం పంతులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, షేక్ మహబూబ్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సిడిపిఓ శ్రీలత



**వల్లూరు మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాల పట్ల బాలికలు అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ శ్రీలత అన్నారు, మండల పరిధిలో వల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చైల్డ్ లైన్ పై అవేర్నెస్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సిడిపిఓ శ్రీలత మాట్లాడుతూ ఉమెన్ ట్రాఫిక్ గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆర్ రాసమ్మ, మహిళా పోలీస్, పార్వతి, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్‌గా మెకానిక్ భార్య లక్ష్మీ నరసమ్మ

– అభినందనలు తెలిపిన పలువురు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలోని మూడిండ్లపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ నరసమ్మ అనే మహిళ శుక్రవారం విడుదలైన డీఎస్సీ పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయిలో 44 ర్యాంకు సాధించారు. మొత్తం 5,580 మంది పరీక్షలు రాయగా. నరసమ్మ ఎస్జీటీలో 44వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచారు. ఈమె భర్త నాగార్జున మెకానిక్ షాపు నడుపుతున్నారు. ఈమె టీచర్ జాబ్ సాధించడంతో ఆ కుటుంబంలో సంతోషం వెల్లి విరిసింది. అలాగే మూడిండ్లపల్లె గ్రామస్తులు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు,మేధావులు, లక్ష్మీ నరసమ్మ ను అభినందించారు

## డీఎస్సీ అభ్యర్థులకు సూచనలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మెగా డి.ఎస్.సి.–2025 అభ్యర్థులకు సూచనలు: త్వరలో జరుగబోయే ఉపాధ్యాయుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డి.ఎస్.సి.–2025 అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికేట్ల పరిశీలన కడప నగరంలోని బాలాజీనగర్ నందు గల యస్.వి.ఇంజనీరింగ్ కళాశాల యందు నిర్వహించబడును. సమాచారం అందుకున్న అభ్యర్థులు సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం యస్.వి. ఇంజనీరింగ్ కళాశాలలో దిగువ తెలిపిన విధంగా సన్నద్ధం చేసుకొని హాజరుకావలయును. వివిధ కేటగిరీ పోస్టులకుగాను జోన్ ఆఫ్ కన్సిడరేషన్ లోకి వచ్చిన అభ్యర్థులకు వారి వ్యక్తిగత మెగా డి ఎస్ సి లాగిన్ ద్వారా కాల్ లెటర్లు అందచేయబడతాయి, కాల్ లెటర్లు డౌన్లోడ్ చేసుకొని అందులో పేర్కొన్న సూచనలు అనుసరించాలి.కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థులు ఇటీవల తీసుకున్న కుల ధృవీకరణ పత్రం మరియు పోస్టులకు సంబంధించిన అర్హతల ఆధారంగా ఒరిజినల్ సర్టిఫికేట్స్ అన్నియు స్కాన్డ్ కాపీలను తయారుచేసుకొనవలయును. అభ్యర్థులు వ్యక్తిగత లాగిన్ నందు అవసరమైన సర్టిఫికేట్ల స్కాన్డ్ కాపీలను అన్నియు వెరిఫికేషన్ కు రాకముందే అప్లోడ్ చేసుకొనవలయును. అప్లోడ్ చేసిన సర్టిఫికేట్స్ అన్నియు 3 సెట్ల నకలు కాపీలను చేసుకొని గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించుకొనవలయును. తమ వెంట 5 పాస్ పోర్టు సైజు ఫోటోలను వెంట తెచ్చుకొనవలయును.గెజిటెడ్ అధికారిచే ధృవీకరించిన 3 సెట్ల నకలు కాపీలను, 5 ఫోటోలను అన్నియు ఒక ఫైల్ ఫోల్డర్ నందు ఉంచుకొని హాజరుకావలయును. వెరిఫికేషన్ జరుపు తేదీని త్వరలో తెలుపబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు

## విజయ దుర్గా దేవిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని బిల్డప్ వద్ద ఉన్న విజయదు ర్గాదేవి అమ్మ వారిని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించు కున్నారు, శనివారం ఆయన కుటుంబ సభ్యులతో విజయ దుర్గా దేవి ఆలయానికి చేరుకోగానే గుడి వ్యవస్థాపకులు దుర్గ మల్లికార్జునరావు స్వాగతం పలికారు, వేద పండితులుఆలయ మర్యాదలతో ఘనంగా పూర్ణకుంభ స్వాగతం తో ఆలయంలోకి తీసుకెళ్లారు, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు ఇచ్చారు, మల్లికార్జున రావు పట్టు వస్త్రాలతో ఎస్పి అశోక్ కుమార్ దంపతులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్ దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు,

# వినాయక మండపాలు పరిశీలన

ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి – ఎర్రగుంట్ల పట్టణ సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ ఐ నాగ మురళి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎర్రగుంట్ల అర్బన్ సీఐ విశ్వనాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించ కుండా ప్రశాంత వాతావరణంలో వినాయక పండగను, నిమర్జనాన్ని జరుపుకోవాలని వినాయక ఉత్సవ కమిటీలకు సూచించారు. పండుగను కుల మతాలకతీతంగా శాంతిభద్రతల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. విగ్రహాల వద్ద, విగ్రహాల శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాల వద్ద గాని, నిమజ్జనంలో గాని ఆకతాయిలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. విగ్రహాల అనుమతికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు పోలీసులు వచ్చి విగ్రహ ఏర్పాటు , ప్రదేశాలు పరిశీలించి కమిటీతో మాట్లాడి అనుమతిస్తారు. విగ్రహ ఏర్పాటులో, నిమజ్జనంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కమిటీ వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పండగ మొదలుకొని నిమజ్జనం



పూర్తి అయ్యేవరకు కమిటీ వారిదే పూర్తి బాధ్యతన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలో ఎవరు అతిక్రమించిన వినాయక నిమజ్జన కమిటీ ఉత్సవ కమిటీ వారిపై చట్టపరమైన చర్యలు తప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల ఎస్ఐ నాగమురళి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సి.కె.దిన్నె పి. హెచ్. సిలో విజయవంతంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం సి.కె.దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం డా. రాఘవేంద్ర పర్యవేక్షణలో జరగడం విశేషం.కార్యక్రమంలో హోమియోపథీ వైద్యురాలు డాక్టర్ కవిత ప్రత్యేకంగా పాల్గొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ప్రాక్టీస్ శిక్షణలో ఉన్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు విభిన్న ఆరోగ్య సేవలు అందించారు. అదనంగా, ఆరోగ్య కేంద్ర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవన విధానం పై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించబడింది. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది.

## యాప్‌తో ఆకతాయిల ఆట కట్టించు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం ఇన్చార్జ్ సబ్ ఇన్స్పెక్టర్,టీమ్ సభ్యులు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు 'శక్తి' యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి శనివారం కడప నగరంలోని జయనగర్ కాలనీలో ఉన్న బాలికల జిల్లా పరిషత్ పాఠశాల యందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, మహిళలు చిన్నారులపై జరుగుతున్న నేరాలు సైబర్ మోసాలు వంటి వాటిపై వారికి అవగాహన కల్పించారు, చైల్డ్ మ్యారేజెస్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ 100 112, వారికి తెలిపారు, శక్తి యాప్ మరియు ఫోక్సో చట్టం పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, తమ ఫోన్ లో ప్లే స్టోర్ నందు శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకొని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు,కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**కడప క్రైమ్ మెజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి అనేక రకాలుగా హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిట్టనిలువున మోసం చేస్తుందని మాజీ ఉప ముఖ్య మంత్రి అంజాద్ భాష మండిపడ్డాడు, శనివారం కడప నగరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటిన ఇంతవరకు రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు, సూపర్ సిక్స్ వాగ్దానాలతో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఇదొక మానవత్వం లేని ప్రభుత్వమని అన్నారు, సామాజిక పెన్షన్లకు తొలగించి ప్రజలకు చంద్రబాబు సరికొత్త నిర్వచనం పలికారు అన్నారు, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా పెన్షన్లు తీసుకుంటున్న వారికి పెన్షన్లు తొలగించి జీవితాలను అంధకారంలో నెట్టారన్నారు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రీ వెరిఫికేషన్ పేరిట తొలగిస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం దారుణం అన్నారు, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అంగవైకల్యం ఉన్నవారికి 100% సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇప్పుడేమో వారికి కోతలు విధించడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు, పెన్షన్ వెయ్యి రూపాయల పెంచడం కోసం లక్షల పెన్షన్లను కోతలు పెడుతుందన్నారు జగన్మోహన్ రెడ్డి హయాంలో 66 లక్షల 34 వేల మందికి పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం వచ్చాక 62 లక్షల 19 వేలకు తగ్గించిందని ప్రభుత్వం అన్నారు, పెన్షన్ విషయంలో స్పీకర్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతున్న తీరు చాలా బాధాకరంగా ఉందన్నారు, గత ప్రభుత్వంలో దొంగ సర్టిఫికెట్ ఇచ్చారని వాటిని తొలగించామని




చెబుతున్నారు అన్నారు టిడిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే ఆ దొంగ సర్టిఫికెట్లు జారీ చేశారన్నారు, వైకల్యం ఉన్నవారికి పెన్షన్ తొలగించడానికి కూటమికి మనసెలా వచ్చిందని ఆవేదన చెందారు, రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వం కోతల ప్రభుత్వం అని అర్థమైందని వీరికి తొందర్లోనే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, కో ఆప్షన్ సభ్యులు జహీర్, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, డిష్ జిలాన్, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, జిల్లా కార్యదర్శులు రమేష్ రెడ్డి, జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు అహ్మద్ సాజన్, మునిశేఖర్ రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు అమరేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్**




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించకుండా ప్రజల ప్రాణాలతో చాలగటమడుతున్న హొటల్స్, బేకరీలు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. శనివారం కడపలో జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఆహార భద్రతా నియమాలను జిల్లాలో హొటల్స్,బేకరి యాజమాన్యాలు పాటించడం లేదన్నారు.నిబంధనలు నియమాలు పాటించకుండా నడుస్తున్న హొటల్స్,బేకరిల యాజమాన్యాల పై ఫు డ్ సేఫ్టీ అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారు అన్నారు. కడప వంటి నగరాలలో రోజు ఏదో ఒక సంఘటన జరు గుతున్న అధికారులలో చలనం లేదన్నారు.కనీసం చర్యలు తీసుకొని,కేసులు నమోదు చేయడంలో ఎందుకు తాస్కారం చేస్తున్నారు అన్నారు.ప్రధాన హొ టల్స్‌లలో బొద్దింకలు రావడం,నిలువ ఎక్కువ రోజులు ఉన్న మాంసం వండటం వంటివి సంఘటనలు నిత్యం జరుగుతున్నాయని అన్నారు. నాణ్యత,పరిశుభ్రత వంటివి కూడా పాటించడం లేదన్నారు.అధికారులు ఇప్పటికైనా హొటల్స్,బేకరి లు,స్ట్రీట్ ఫుడ్ సెంటర్స్ వంటివి వాటి పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**సిపిఐ మహాసభల్లో వేదికగా చర్చలు చేపడుతాం**




**వేంపల్లె మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అందుకు సిపిఐ మహాసభల్లో ఈ అంశాలపై వేదికగా చర్చిస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం లు అన్నారు. శనివారం వేంపల్లె నుంచి నాయకులు, భవన నిర్మాణ కార్మికులు సిపిఐ మహాసభలకు బయల్దేరి వెళ్లారు. తమ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, జీవిత భీమా, సంక్షేమ బోర్డు ఏర్పాటు, వివిధ కారణాలతో మరణించిన వారికి క్లయిమ్స్ పరిష్కరించేందుకు మహాసభల్లో చర్చలు జరిపిస్తామని, కడప జిల్లా ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధనకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగ్గయ్య, కార్మిక సంఘం నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నకు విశేష పూజలు

**పులివెందుల ఘనంగా శ్రావణమాసం చివరి శనివారం వేడుకలు**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా శ్రావణ శనివారం చివరి రోజున అత్యంత ఘనంగా వేడుకలను భక్తులు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా శ్రావణమాసం చివరి శనివారం రోజున పట్టణంలోని తూర్పు వీరాం జనేయ స్వామి, పడమటి వీరాంజనేయ స్వామి, కోతి సమాధి వీరాంజ నేయ స్వామి, ఆర్టీసీ బస్టాండ్ వీరాంజనేయ స్వామి, తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. అలాగే ఇటీవల కొత్తగా వెలసిన కదిరి రోడ్ లోని గుట్ట ఆంజనే యస్వామి, అడ్డగుట్ట ఆంజనేయ స్వామి ఆలయాల్లో కూడా భక్తులు స్వామివారి సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూ ర్పు వీరాంజనేయ స్వామి, పడమటి వీరాంజనేయ స్వామి, గుట్ట ఆంజ నేయస్వామి ప్రాంతాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**ఆప్ కోఆర్డినేటర్‌లకు దుశ్శాలువతో సన్మానం**




**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆమ్‌ఆద్మీపార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్ సూచించినట్లు జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. విజయవాడలోని పార్టీ సర్వ సభ్య సమావేశంలో జిల్లాకు చెందిన కోఆర్డినేటర్ లు రహంతుల్లాను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే పార్టీకి అందించిన వివిధ సేవల పట్ల ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం రహంతుల్లా మాట్లాడుతూ అవినీతి రహిత పాలన, పేదల సంక్షేమం కోసం పని చేసే పార్టీ ఆమ్‌ఆద్మీపార్టీ అని, జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అలాగే తమ పార్టీ అధిష్టానం మేరకు దిశ నిర్దేశించి ప్రజల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు ఫైజా దస్తగిరి, దాదాపీర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దృతరాష్ట్ర పాలన సాగిస్తోన్న కూటమి ప్రభుత్వం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దృతరాష్ట్ర పాలనను సాగిస్తోందని వైసీపీ మాజీ కౌన్సిలర్ అగ్గారపు శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ కళ్ళుండే చూడలేని పరిస్థితుల్లో వికలాంగుల పెన్షన్లు ఇష్టానుసారంగా తొలగించారన్నారని విమర్శించారు. స్థానిక 33 వ వార్డు ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు కు చెందిన దేవరశెట్టి అనసూయ అనే మహిళ పుట్టుక తో మూగ చెవిటి తనంతో ఉందని, ఏళ్ల తరబడి ఆమెకు పెన్షను వస్తున్నప్పటికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తొలగించడం అన్యా యమన్నారు. ఆమెకు వెంటనే పెన్షన్ ను పునరుద్ధరించాలని అధికా రులను కోరారు. అలాగే రాష్ట్రంలో ఇలాంటి వాళ్ళు ఎంతో మంది ఉన్నా, అలాంటి వాళ్ళు సైతం పెన్షన్ భరోసాతోనే జీవనం సాగిస్తున్నారని, వారి బాధను గుర్తించి తొలగించిన వాళ్లందరికీ పెన్షన్లు ఇవ్వాలని కోరారు.

## డీఎస్సీ 2025 లో మెరిసిన ఆణిముత్యాలు

**ఒకే కుటుంబంలో ఇద్దరికీ (అక్కాచెల్లెళ్లు)**




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన డీఎస్సీ(2025) పరీక్షా ఫలితాలలో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్న మహబూబ్ నగర్‌లో నివాసం ఉంటున్న ఉపా ధ్యాయుడు ఖాదర్ భాష కుమార్తెలు ఎస్ మెహతాబ్ ఎస్‌జిటిలో 91.13 మార్కులతో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. అలాగే ఎస్. రేష్మ ఏకంగా 4 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఒకే కుటుంబంలో అక్కాచెల్లెళ్లు అయిన ఇద్దరికీ ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడంతో తల్లిదండ్రులు స్నేహితులు, శ్రేయోభి లాషులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థినులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం

**అట్లూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయమ్మ**

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098 గురించి అట్లూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు బాలికలకు అత్యవసర సమయాలలో సహాయం కోసం 1098 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, అలాగే మైనర్ బాలికలకు తల్లిదండ్రులు కానీ బంధువులు కానీ వివాహాలు చేస్తున్న సమయంలో కానీ ఎవరైనా ఆకతాయిలు అమ్మాయిలను టీ జ్ చేయటం అసభ్యంగా ప్రవర్తించడం లాంటి చేష్టలు చేసినప్పుడు సమస్యలను ధైర్యంగా, సమర్థవంతంగా ఎదుర్కోవటానికి ఈ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ అనేది ఆయుధం లాంటిదని పేర్కొన్నారు ఈ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు చెప్పవచ్చునన్నారు బాలికలందరూ కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు చదువుకోవాల్సిన వయసులో పిల్లలు ఎవరు కూడా పనిచేయకూడదని బాగా చదువుకోవాలని బాల్యవివాహాలకు దూరంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, అట్లూరు కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి

**పోలీసు, ఫైర్, సంబంధిత అధికారుల అనుమతి పొందాలి**

**అవాంఛనీయ సంఘటనలు జరిగితే కమిటీదే బాధ్యత – డీఎస్పీ పూతి భావన**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని డిఎస్పీ పూతి భావన సూచించారు. శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను నందు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని పట్టణ, మండల, రాజుపాలెం మండలాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండగ జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలో మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించదలచిన వారు ముందస్తు పోలీసు అనుమతి పొందాలని, ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని వివరించారు. అనుమతి ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ఉత్సవ కమిటీలు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా గణేష్ ఉత్సవ్.నెట్ (%ళ్ట్రజూం://స్త్రుఘఅవంప్త్రబ–ఖుజ.అవ్%) వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ మొబైల్ నెంబర్‌తో ఓటిపి ద్వారా లాగిన్ అయి అప్లికేషన్ సబ్మిట్ చేయాలని, పోలీస్ వారు వెరిఫై చేసిన తరువాత క్యూఆర్ కోడ్ డౌన్‌లోడ్ చేసి మండపం వద్ద అతికించాలని తెలియజేశారు. అదే విధంగా సంబంధిత పోలీస్ స్టేషన్‌కి వివరాలు అందజేయాలన్నారు. కనీసం 5 మంది సభ్యులతో కమిటీ ఏర్పడి, వారి గుర్తింపు కార్డుల నకలులు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందాలని, స్థల అనుమతి ప్రైవేట్ స్థలమైతే యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా పొందాలని, ఫైర్ మరియు విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని, మండపాలలో ఇసుక, నీటి బిందెలు సిద్ధం ఉంచాలని, విద్యుత్ వైరింగ్ సురక్షితంగా ఉండాలని, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం రోజుల సంఖ్య, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం, వాహన వివరాలు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వాడాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వాడరాదని తెలిపారు. రాత్రి సమయాల్లో మండపాల వద్ద కమిటీ ప్రతినిధులు తప్పనిసరిగా కాపలా ఉండాలని, విలువైన వస్తువులు ఉండరాదని స్పష్టం చేశారు. పందిళ్లు, మండపాలు రహదారులపై ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని వివరించారు. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేక నినాదాలు చేయరాదని, అసభ్య ప్రదర్శనలు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడరాదని తెలిపారు. డిజే సిస్టమ్స్, పేలుడు పదార్థాలు పోలీస్ అనుమతి లేకుండా వాడరాదని, నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం మంచి స్థితిలో ఉండాలని, లైసెన్స్ ఉన్న డ్రైవర్ తప్పనిసరిగా వుండాలని సూచించారు..వాహనంలో మైనర్లు, మద్యం సేవించిన వారు ఉండరాదని, తప్పనిసరిగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా కమిటీలు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగినా పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. ఏవైనా అనుమానాస్పద లేదా అవాంఛనీయ సంఘటనలు గమనించిన పక్షంలో వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. కామనూరు నిమజ్జనం పాయింట్ వద్ద ఈతకు, మహిళలకు, చిన్నపిల్లలకు అనుమతి లేదని వివరించారు. నిమజ్జనం పాయింట్ వద్ద లైటింగ్, క్రేన్ సదుపాయం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి, టూ టౌన్ సిఐ సదాశివయ్య, త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్, రూరల్ సిఐ బాలమద్దిలేటి, ట్రాఫిక్ సిఐ రాజగోపాల్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.